విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శనివారం 30 ఆగస్టు 2025 8 పేజీలు

పోరాట యోధుడు యార్లగడ్డ సుబ్బారావు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల

విశాలాంధ్ర-మంగళగిరి : ప్రజా పోరాటాల యోధుడు యార్లగడ్డ సుబ్బారావు అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ అన్నారు. కమ్యూనిస్టు యోధుడు యార్లగడ్డ సుబ్బారావు 27వ వర్ధంతి సభ చినకాకాని పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగింది. ఈ సభకు సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముందుగా సీపీఐ కార్యాలయం వద్ద గల యార్లగడ్డ సుబ్బారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జంగాల మాట్లాడుతూ యార్లగడ్డ సుబ్బారావు జీవితమే ఒక పోరాట గాథ. రైతు, కూలి, కార్మికుల న్యాయ హక్కుల కోసం ఆయన నిరంతరం శ్రమించారన్నారు. జమీందారీ దోపిడీకి వ్యతిరేకంగా, కూలీలకు కనీస వేతనాలు, కార్మికులకు హక్కులు సాధించుకోవడంలో ఆయన నిరంతర పోరాటం చేశారని ఆయన జీవితం యువతకు మార్గదర్శనం కావాలని అన్నారు. కేవలం రైతు ఉద్యమాలకే కాకుండా కూలి, కార్మిక వర్గాల కోసం కూడా ఆయన శ్రమించారన్నారు. అత్యవసర పరిస్థితులలోనూ ప్రజల హక్కుల కోసం ఆయన భయపడకుండా నిలబడ్డారని చెప్పారు. తన జీవితాన్నంతా పేద ప్రజల రైతు కూలీల కోసం పోరాటం చేసి నిరుపేదలకు ఎందరికో ఇళ్ల స్థలాలు ఇప్పించిన యార్లగడ్డ సుబ్బారావు పేరుతోనే గ్రామంలో కాలనీ ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని, రైతులను కార్పొరేట్ల చేతిలో బానిసలుగా మార్చే మూడు వ్యవసాయ చట్టాలను తిరస్కరించినప్పటికీ, దానికి సమానమైన నిర్ణయాలను మళ్లీ అమలు చేస్తోందన్నారు. కార్మికుల హక్కులను కుదించే కార్మిక కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను పూర్తిగా అమలు చేయాలని, ముఖ్యంగా విద్యుత్ స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల నడ్డి విరిచే విధానాలు అమలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రజల సమస్యలను విస్మరించి, అధానీ-అంబానీల ఆస్తులను పెంచడమే బీజేపీ పాలన ప్రధాన ధ్యేయంగా మారిందన్నారు. దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ పెద్దల చేతుల్లోకి నెట్టేస్తుందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు నిరంతరం పెరుగుతున్నా, విద్యుత్ బిల్లులు, ఆహారధరలు ఆకాశాన్ని తాకుతున్నా, కేంద్రం కేవలం కార్పొరేట్ లాభాల కోసం మాత్రమే మిగతా 2 లో

పకడ్బందీగా
స్మార్ట్ రేషన్ కార్డుల రూపకల్పన

మంత్రి కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పకడ్బందీగా స్మార్ట్ రేషన్ కార్డుల రూపకల్పనకు శ్రీకారం చుట్టిందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నగర కార్పొరేషన్ 45వ డివి జన్ పరిధిలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో శుక్రవారం స్త్రీ శక్తి పథకం మహిళలతో ఆత్మీయ కలయిక కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆ డివిజన్‌లో పదిమంది మహిళలకు కొత్తగా వచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న రేషన్ కార్డుల్లో కుటుంబానికి చెందిన సభ్యులందరి ఫొటో ఉండేదని, ఆ స్థానంలో కుటుంబ యజమాని ఫొటో ఉంటుందని తెలిపారు. ఈ కార్డులు బ్యాంకు డెబిట్ కార్డు,ఏటీఎం తరహా ఉంటుందని, స్మార్ట్ ఈబిపాస్ మిషన్లను కూడా ప్రభుత్వం అందుబాటులోకి తెనున్నదని, ఈ స్మార్ట్ కార్డులను ఈ యంత్రం ద్వారా స్వైప్ చేస్తే వివరాలు వస్తాయని, సర్వర్ సమస్యలుండవని తెలిపారు. సరుకులు తీసుకున్న వెంటనే రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి సమాచారం అందుతుందని, లబ్దిదారుడు క్యూఆర్‌కోడ్ స్కానింగ్‌తో మిగతా 2 లో

శంకర కంటి వైద్యశాల సేవలు
అభినందనీయం

సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: శంకర కంటి వైద్యశాల వారి సేవలు అభినందనీయమని సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో శంకర కంటి వైద్యశాల, జిల్లా అందత్వ నివారణ సంస్థ సహకారంతో శుక్రవారం స్థానిక శారదా కాలనీలో ఉచిత కంటి పరీక్షలు, శుక్లాల ఆపరేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర కమిటీ సభ్యులు విరిగినేని వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా కోట మాలాద్రి, నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజా సమస్యలు పరిష్కరించడం, పోరాటాలు నిర్వహించడమే కాకుండా ప్రజలకు అవసరమగు సందర్భాలలో సేవా కార్యక్రమాలు చేయడంలో కూడా ముందుంటుందని అందులో భాగంగానే నేడు ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మానవ శరీరంలో అన్ని అవయవాల కన్నా కళ్ళు అత్యంత ముఖ్యమైనవని వాటి ద్వారానే ప్రపంచాన్ని మనం చూడగలుగుతున్నామని అటువంటి కళ్లకు సంబంధించినటువంటి వైద్యం నేటి సమాజంలో ఎంతో ఖర్చుతో కూడుకున్నదని శంకర ఉచిత కంటి మిగతా 2 లో

30 టన్నుల యూరియా కుంభకోణం

- ప్రైవేటు దుకాణాలకు తరలింపు
- వ్యవసాయ అధికారులపై రైతులు ఆగ్రహం

విశాలాంధ్ర- ఏ కొండూరు: వేలాది రూపాయిలు ఖర్చు చేసి వేసిన పంటకు ఎరువులు అందక నానా ఇబ్బందులు పడుతున్న రైతులకు నామా మాత్రంగా వచ్చిన ఎరువులను స్వార్థప్రయోజనాలు కోసం దారి మళ్లిస్తున్నారని రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లో వెళితే ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ ఆరంభం నుంచి యూరియా దొరక్క అధిక ధరలకు బ్లాక్ మార్కెట్ల ద్వారా కొనుగోలు చేస్తున్న రైతులకు ఏ కొండూరు మండల వ్యవసాయ అధికారులు వ్యవహరిస్తున్న తీరు రైతుల పాలిట శాపాలుగా మారింది. మండలంలోని చీమలపాడు రైతు సేవా కేంద్రానికి ఈనెల 8 9 10వ తేదీలలో 30 టన్నుల యూరియా మార్క్ ఫెడ్ ద్వారా వచ్చిన ఆ యూరియాను అధికారులు చీమలపాడు గ్రామాల్లోని ప్రైవేట్ ఎరువుల దుకాణాలకు తరలించినట్లు సమాచారం. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గుట్టుచప్పుడు కాకుండా యూరియాను దొడ్డిదారిన తరలించేసి అధికారులు సొమ్ము చేసుకున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు ఈ ప్రాంత రైతులు గత రెండు సంవత్సరాలుగా వ్యవసాయం వల్ల పూర్తిగా నష్టాల్లో కూరుకుపోయి అప్పుల ఊబిలో ఉండి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతూ ఉండగా మండల వ్యవసాయ శాఖ అధికారులు చేసిన పనికి ములిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా రైతుల పరిస్థితి తయారైంది ప్రభుత్వ నిబంధనల ప్రకారం యూరియా కట్ట ధర సుమారు రూ.266 ఉండగా ఒక్కొక్క కట్టను రూ.300 చొప్పున ప్రైవేట్ ఎరువుల దుకాణాలకు విక్రయించారని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం సరఫరా చేసిన యూరియా కట్టలను ప్రైవేటు దుకాణాల్లో రైతులు రూ 400 నుండి 480 వరకు కొనుగోలు చేస్తున్నామని రైతులు లబోదిబోమంటున్నారు. రైతులకు మేలు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం యూరియాను రైతు సేవా కేంద్రాలకు తరలిస్తుండగా ఉత్తర్వులను పాటించవలసిన వ్యవసాయ అధికారులు మాత్రం తమ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని మండిపడుతున్నారు. అధికారుల అక్రమాలు తోడై రైతులను కోలుకోలేని విధంగా నష్టాలకు గురి చేస్తున్నారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ విషయమై అధికారిని వివరణ కోరగా యూరియా రైతు సేవా కేంద్రాలకు రాలేదని త్వరలోనే వస్తుందని సమాధానం ఇచ్చారు . ఇది ఇల ఉండగా ఇదే విషయాన్ని జిల్లా మార్క్ ఫెడ్ అధికారులను సంప్రదించగా ఆగస్టు 10వ తేదీన చీమలపాడు ఏకొండూరు రైతు సేవా కేంద్రానికి 30 టన్నుల యూరియా సరఫరా చేశారని తెలిపారు. అలానే ఈనెల లోనే ఆ యూరియాని అమ్మినట్లు కూడా వ్యవసాయ అధికారులు చూపించారని వివరణ ఇచ్చారు. రైతులకు అందవలసిన యూరియను అక్రమంగా ప్రైవేట్ దుకాణాలకు తరలించి సొమ్ము చేసుకున్న మండల వ్యవసాయ అధికారులపై తగిన చర్యలు మిగతా 2 లో

ప్రహసనంగా మారిన సాహిత్య, కళా పురస్కారాల ఎంపిక

అరసం కార్యదర్శి శరచ్చంద్ర జ్యోతిశ్రీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సాహిత్య, కళా రంగాలలో జాతి ఔన్నత్యాన్ని చాటేలా రచయితలు, కళాకారులు చేసిన కృషికి, ఆ కృషి సామాజిక వికాసానికి, పురోగమనానికి దోహదపడే స్థాయిని అనుసరించి పురస్కారాలు అందజేయడం చాలా కాలంగా వస్తున్న సంప్రదాయమని, ఇందుకోసం ప్రభుత్వ సంస్థలు ఇటీవలి కాలంలో అనుసరిస్తున్న తీరు ఒక ప్రహసనంగా మారిపోయిందని అరసం కార్యదర్శి కె.శరచ్చంద్ర జ్యోతిశ్రీ ఒక ప్రకటనలో అన్నారు. కవులు, కళాకారులను గౌరవించడం మాట అలా ఉంచి అవమానకరంగా ఉంటోందని ఆవేదన వెలిబుచ్చారు. పురస్కారాల ఎంపికకు గతంలో గౌరవ ప్రదమైన విధివిధానాలు ఉండేవని, సంబంధిత రంగాలకు సంబంధించిన ప్రభుత్వ సంస్థలు, వాటికి తగిన విధంగా సలహా సంఘాలు ఉండేవని గుర్తుచేశారు. అవి ఆయా కాల పరిమి తులకు లోబడి వచ్చిన సాహిత్య, కళా ప్రక్రియల్లోని విశిష్ట రచనలను, ప్రదర్శనలను పరిశీలించి ఎంపిక చేసి వాటి రచయితలు, కళాకారులను గుర్తించి సందర్భానుసారంగా ఉచిత రీతిన పురస్కారాలను ప్రభుత్వం ద్వారా అందజేసి సత్కరించేవన్నారు. తెలుగు అకాడెమీ ఉగాది పురస్కారాలు, కందుకూరి వీరేశలింగం, గిడుగు రామమూర్తి, గుర్రం జాషువా పురస్కారాలు, అలాగే సంగీత నాటక అకాడమీల పురస్కారాలు ఎంపికకు నిర్దిష్ట ప్రక్రియ, విధివిధానాలు ఉండేవని, నేడు వాటన్నింటినీ పక్కన పెట్టేశారన్నారు. రచయితల, కళాకారుల ఎంపికలో వారి సృజన, కృషి, సేవలు, వాటి ఔన్నత్యాలు పక్కకుపోయాయని, రాజకీయ అంశాలు, ఆశ్రిత పక్షపాతాలు ఆ స్థానాన్ని ఆక్రమించాయన్నారు. అధికారంలోకి వచ్చిన రాజకీయ పార్టీ తన ఇష్టానుసారంగా విధివిధానాలను రూపొందిస్తోందని, ఆయా రచయితల రాజకీయ భావజాలాన్ని, వారి రాజకీయ కార్యాచరణను మిగతా 2 లో

నైపుణ్యాలను పెంపొందించుకుని పోటీ పరీక్షల్లో నెగ్గాలి 4లో

ఆధార్ కార్డు ఆధారంగా రైతులకు ఎరువులు ఇవ్వాలి: సీపీఐ 8లో

మొదటి పేజీ తరువాయి

పోరాట యోధుడు యార్లగడ్డ సుబ్బారావు

పనిచేస్తోందని మండిపడ్డారు. రైతులు అప్పుల బారిన పడి ఆత్మహత్యలు చేసుకుంటున్నా, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో విఫలమవుతున్నా, కార్మికులు తక్కువ జీతాలతో దోపిడీకి గురవుతున్నా బీజేపీ పట్టించుకోవడం లేదన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకోవడం కోసం వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు ఐక్యంగా పోరాడాలని జంగాల పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలోనూ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని మండిపడ్డారు. స్మార్ట్ మీటర్ల బిగింపును ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. యార్లగడ్డ సుబ్బారావు నిరంతరం ప్రజల పక్షాన నిలబడి అనేక పోరాటాలు చేశారని గుర్తుచేశారు. సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య పలు విప్లవ గేయాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మేడా హనుమంతరావు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ సుబ్బారావు, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, చిన్ని సత్యనారాయణ, జవ్వాది సాంబశివరావు, ముసునూరి సుహాస్, గ్రామ శాఖ కార్యదర్శి కటారి జేసుదాస్, సీనియర్ నాయకులు బొర్రా మల్లికార్జునరావు, మంచా వెంకటగిరి, కె.చిన్న సాంబయ్య, కుర్ర గోపి, పి.బాలస్వామి, జూట్రూ శంకర్రావు, తోట వీరనారాయణ, కటారి జోజి, కారుమంచు లక్ష్మయ్య, పడవల సత్యనారాయణ, కటారి భూషణం తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా స్మార్ట్ రేషన్ కార్డుల రూపకల్పన

సరుకులు తీసుకున్న సమాచారం మొత్తం తెలుసుకోవచ్చని, సందేహాల నివృత్తికి టోల్ ఫ్రీ నెంబర్ 1967లో సంప్రదించవచ్చని తెలిపారు. తాజా పరిణామాలతో రేషన్ పంపిణీ వ్యవస్థ నూతన సాంకేతిక మార్పులతో అత్యంత పగడ్బందీగా అమలుజరుగుతుందని కొల్లు రవీంద్ర తెలిపారు. రాష్ట్రంలోని పేదప్రజలకు బియ్యం కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ సరఫరాలో ఉన్న అవకతవకలను పూర్తిగా నిర్మూలించడం కోసం స్మార్ట్ రేషన్ కార్డులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, గత వైసీపీ ప్రభుత్వంలో రేషన్ కార్డులపై నాయకుల ఫోటోలు, పార్టీ రంగులు ఉండేవని, ఇప్పుడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కొత్త స్మార్ట్ రేషన్ కార్డులపై ఎటువంటి రాజకీయ చిహ్నాలు, ఫోటోలు ఉండవని ఇది ప్రజలకు చెందిన కార్డు, ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు కార్డు కాబట్టి పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ చిహ్నాం మరియు క్యూఆర్ కోడ్‌తో ఈ కార్డులను ప్రతి ఒక్కరికి వారి ఇంటి వద్దకే వెళ్లి అందించడం జరుగుతోందని మంత్రి తెలిపారు. మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పివి. ఫణికుమార్ 45వ డివిజన్ సచివాలయ వీఆర్‌ఓ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

శంకర కంటి వైద్యశాల సేవలు అభినందనీయం

వైద్య శిబిరం ద్వారా వైద్యం చేయించుకున్న ప్రజలకు ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా వైద్యం అందుతుందని. ఈ విధమైన సేవలు అందిస్తున్న శంకర కంటి వైద్యశాల వారిని ఎంతో అభినందించిన దగ్గ విషయమని వారన్నారు. గుంటూరు నగరంలో సీపీఐ ఆధ్వర్యంలో వందలాది క్యాంపులు నిర్వహించామని వేలాదిమందికి ఉచితంగా శుక్లాల ఆపరేషన్లు చేయించామని రాబోయే రోజులలో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి పార్టీ శ్రేణులు ముందు ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

30 టన్నుల యూరియా కుంభకోణం

తీసుకొని తమకు న్యాయం చేయాలని ఈ ప్రాంత రైతులు జిల్లా కలెక్టర్‌కు ముక్తకంఠంతో విజ్ఞప్తి చేస్తున్నారు.

అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి



రైతుకు చేరవలసిన యూరియను అక్రమ మార్గాల్లో తరలించి సొమ్ము చేసుకున్న అధికారలపై చర్యలు తీసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కౌలు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి మేకల డేవిడ్ డిమాండ్ చేశారు. బ్లాక్ మార్కెట్ కు తరలి వెళుతున్న యూరియాను రైతు సేవా కేంద్రాలు, సహకార సొసైటీలు అమ్మాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడమే కాకుండా ఉన్నతాధికారులు వ్యవసాయ శాఖ అధికారిపై చర్యలు తీసుకొని ప్రైవేటు ఎరువుల దుకాణాలకు తరలించిన యూరియాను వెంటనే రికవరీ చేసి రైతులకు అందించాలని భవిష్యత్తులో ఇటువంటి పనులు జరగకుండా ఆ అధికారిపై ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆర్డీవో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రైతు సంఘం కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతావని ఆయన తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యం కావాలి: జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : నియోజకవర్గవ్యాప్తంగా అర్జీలతో వచ్చే ప్రజల ప్రతిసమస్య పరిష్కారమే అధికారుల తొలి ప్రాధాన్యం కావాలని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ఆదేశించారు. ఎప్పుడైతే అది సాధిస్తామో... తమ వద్దకు వచ్చే ఫిర్యాదులు, అర్జీలు ఎప్పుడైతే సున్నాకు చేరుకుంటాయో అప్పుడే ప్రజాదర్బార్ కార్యక్రమాలకు నిజమైన సార్థకత అన్నారు. వినుకొండ పట్టణం కొత్తపేటలోని తన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ప్రజలు నేరుగా ఆయనను కలిసి తమ సమస్యలు విన్నవించుకున్నారు. వివిధ మండలాల నుంచి తరలివచ్చిన ప్రజల సమస్యలను శ్రద్ధగా విని వారికి అండగా ఉంటామని, పరిష్కారం చూపుతామని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయం, పోలీస్, తాగునీటి సహా వివిధ సమస్యలపై 41 అర్జీలు వచ్చాయి.

అనంతరం జీవీ మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి, స్థానిక, ప్రజా సమస్యలకే ఎల్లవేళల తన తొలి ప్రాధాన్యమన్నారు. ఇబ్బం దుల్లో ఉన్నప్పుడు ఎప్పుడైనా తన కార్యాలయానికి రావచ్చొని.. ప్రజలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా రైతులు, వృద్ధులు, మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అధికారులు కాస్త ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.

మాదక ద్రవ్యాల బానిసలకు కౌన్సిలింగ్, చికిత్స అందేలా చర్యలు : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జిల్లాలో మాదక ద్రవ్యాలకు బానిసైన వారికి సత్వరమే డీ ఎడిక్షన్ సెంటర్ల ద్వారా కౌన్సిలింగ్, చికిత్స అందించేలా జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారులు ఇతర ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పటిష్ట ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని డీఆర్సీ సమావేశ మందిరంలో కలెక్టర్ నాగలక్ష్మీ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌తో కలసి జిల్లా స్థాయి మాదకద్రవ్యాల సమన్వయ కమిటీ సమావేశం జిల్లా అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగాన్ని పూర్తి స్థాయిలో అరికట్టేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రితో పాటు, జిల్లా జైలు లోను డీ ఎడిక్షన్ సెంటర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా, అమ్మకాలపై సమాచారం ఉంటే అన్ని శాఖల అధికారులు పోలీస్ లకు సత్వరమే అందించాలన్నారు. విద్యా సంస్థల్లో మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్పరిణామాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగించకుండా హాస్టల్స్ లోను, విద్యాసంస్థల ప్రాంగణంలో పర్యవేక్షించాలన్నారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల వలన కలిగే అనార్ధాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేలా వారధి, పల్లే నిద్ర, అపరేషన్ నషా ముక్త్ భారత్ అపరేషన్ సేఫ్ క్యాంపస్ ద్వారా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో గత నెల రోజులుగా 8 ఎన్డీపీఎస్ కేసులు రిజిస్టర్ చేసి 53 మందిని అరెస్ట్ చేశామన్నారు. ఎక్సైజ్, పోలీస్ శాఖలు సమన్వయం చేసుకుంటూ మత్తు పదార్ధల వినియోగం, అమ్మకాలు రిపీటెడ్ గా చేస్తున్నా వారిపై పీఐటీ ఎన్డీపీఎస్ యాక్ట్ క్రింద కేసులు నమోదుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి పాల్గొన్నారు.

తెలుగును ప్రజల భాషగా మార్చిన గిడుగు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గ్రాంధికంలో సాగిన తెలుగును అతి సామాన్య జన వాడుక భాషలోకి మార్చిన ఘనత గిడుగు వెంకటరామ్మూర్తికి దక్కుతుందని దొప్పలపూడి జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్‌ఎం జ్యోతిర్మయి అన్నారు. గిడుగు వెంకటరామ్మూర్తి జయంతి సందర్భంగా దొప్పలపూడి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో తెలుగు భాషాదినోత్సవం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా గిడుగు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పొంచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిర్మయి ప్రసంగించారు. తెలుగు పండిట్ రాచకొండ విజయకుమారి మాట్లాడుతూ గిడుగు వారి వ్యావహారిక భాషోద్యమ ఫలితంగానే కొందరికి మాత్రమే పరిమితమైన తెలుగు భాష వాడుక భాషగా రూపొంది అందరూ చదువుకునే అవకాశం కలిగిందని అన్నారు. అతి సామాన్యుడికి కూడా తెలుగు భాషను అందించిన గిడుగు చిరస్మరణీయులని అన్నారు. చిల్డ్రన్స్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఇంటలెక్చువల్ ఫోరమ్ అధ్యక్షులు జి.శాంతమూర్తి మాట్లాడుతూ మాతృభూమిని మాతృభాషను మరవకూడదని విద్యార్థులకు సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు పెన్నులు బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్రావు, విజయలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ థామస్‌లో జాతీయ క్రీడా దినోత్సవం

విశాలాంధ్ర-పొన్నూరు : సెయింట్ థామస్ కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు దినోత్సవం ఘనంగా జరిగింది. పాఠశాల డైరెక్టర్ ప్రిన్సిపాల్ రోజ్ థామస్ మేజర్ ధ్యాన్ చంద్, గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటాలకు నివాళులర్పించారు. ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. ఫెన్సింగ్ జిల్లా స్థాయి పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు, పతకాలు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు సురేష్ బాబు, రాజ్యలక్ష్మి, రాజయ్య, పీఈటీ టి.అర్జున రావులను కూడా ప్రత్యేకంగా సత్కరించారు.

సంపూర్ణ క్రమశిక్షణ, విద్య వీవీఐటీయూ నినాదం

విశాలాంధ్ర-పెదకాకాని : మంచి నడవడికతో ఉంటే విజయం తప్పక వరిస్తుందని వీవీఐటీయూ విశ్వసిస్తుందని, క్రమశిక్షణలో కూడిన అధునాతన విద్య, ఉపాధి, నైపుణ్యాలతో పాటుగా విద్యార్థులకు మంచి అనుభూతులను, జ్ఞాపకాలను వీవీఐటీ విశ్వవిద్యాలయం అందిస్తుందని యూనివర్సిటీ చాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ అన్నారు. కళాశాలలో నిర్వహించిన 2025-26 విద్యాసంవత్సరము మొదటి ఏడాది విద్యార్థుల తరగతుల ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈఏస్ సెట్ 2025లో టాప్ ర్యాంకర్లుగా నిలిచి, విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందిన విద్యార్థులు జ్యోతిప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ వీవీఐటీ విశ్వవిద్యాలయంగా ప్రకటించిన వెంటనే విద్యార్థులు తల్లిదండ్రుల నుంచి అనూహ్య స్పందన లభించిందని, వారి నమ్మకం మాపై మరింత బాధ్యత పెంచిందని అన్నారు. వైస్ చైర్మన్ వాసిరెడ్డి మహదేవ్, సెక్రటరి సూర్యదేవర బదరిప్రసాద్, అకడమిక్ డీన్ డాక్టర్ కె.గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సాహిత్య, కళా పురస్కారాల ఎంపిక

(మొదటి పేజీ తరువాయి) అధికార పార్టీ కింది స్థాయి రాజకీయ కార్యకర్తల ద్వారా విచారణ జరిపి, కొండొకచో సరాసరి ఆయా రచయితలు, కళాకారుల ఇళ్ళకు వెళ్లి ఇంటర్వ్యూ చేసి మరీ ఎంపిక చేసే దుస్థితి దాపురించిందన్నారు. అంతా హడావుడి, గందరగోళం, రెండు మూడు రోజుల్లో పురస్కార ప్రదానం జరగనుండగా ఏ అర్ధరాత్రో, అపరాత్రో ఇంటి తలుపులు తట్టి మీరు ఫలానా కదా? మీ రాజకీయ వైఖరి ఏమిటంటూ? విచారిస్తున్నారన్నారు. కొందరికి మీరు ఫలానా పురస్కారానికి ఎంపికయ్యారు. తెల్లవారితే ఫలానా నగరంలో జరిగే ఉత్సవాల్లో మీరు పురస్కారాన్ని అందుకోవడానికి రావాలని ఫోన్ సమాచారంగా చెపుతున్నారన్నారు. తగినంత వ్యవధి లేక దూర ప్రాంతాల వారు అవార్డులను స్వయంగా స్వీకరించే అవకాశం కోల్పోతున్నారని చెప్పారు. ఇకనైనా ఇలాంటి ప్రహసనాలకూ, రాత్రికి రాత్రే అవార్డుల మొక్కుబడి పంపకాలకు స్వస్తి చెప్పాలని, గౌరవప్రదమైన విధివిధానాలు రూపొందించాలని అరసం విజ్ఞప్తి చేస్తుందన్నారు. రచయితలకు రచనా ప్రక్రియల్లోను, కళాకారులకు నాటక, నృత్య, సంగీత ప్రదర్శనల్లోనూ సంబంధిత పురస్కారాలనే ప్రదానం చేయాలని, కలగా పులగం చేయరాదని అరసం అభ్యర్థిస్తుందని అన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు సిటీ, చంద్రమౌళి నగర్, సిద్దార్థ గార్డెన్స్, రింగ్‌రోడ్, డోర్ నెం.4-18-38(72)రు, కాపురస్తురాలు అయిన **ముంద్రు రామారావు గారి కుమార్తె ముంద్రు పావని** గారి నుండి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియ జేయునది ఏమనగా, నా క్లయింటు తాలూకు ఆస్థి అయిన హస్సానాబాద్ గ్రామ డి.నెం.61/1, 61/2, 61/3, 61/4, 61/5, 62/8, 79/4, 79/5, 72/2A, 72/1, 78/4A & 79/3 నందు య.18-70 సెంట్లు భూమిని నా క్లయింటు గుంటూరు జిల్లా, తాడికొండ(మం), మోతడక గ్రామ కాపురస్తులు అయిన కొమ్మినేని వెంకటేశ్వర్లు గారి కుమారుడు కొమ్మినేని హేమంత్ గారి వలన క్రయంపొంది వారిచే తన పేరటికి ది.14.06.2018 న విక్రయ దస్తావేజుని వ్రాయించుకొని శ్రీ కొరిటెపాడు సబ్-రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెంబర్.2728/2018రుగా రిజిస్టరు కాబడినట్టి విక్రయ దస్తావేజు రీత్యా నా క్లయింటుకు సంక్రమించి నా క్లయింటు స్వాధీనానుభవ, సర్వ, సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవించుచున్నట్టి పై తెలిపిన ఆస్తికి సంబందించిన ఒరిజినల్ లింక్ దస్తావేజులు అయినట్టి యస్.ఆర్.ఓ. క్రోసూరు నందు రిజిస్టరు కాబడినట్టి మూడు వేర్వేరు జనరల్ పవర్ అఫ్ అటార్నీతో కూడిన విక్రయ అగ్రిమెంట్లు అయిన దస్తావేజు నెం.1006/2014, 1007/2014, 1008/2014 మరియు ఒక విక్రయు దస్తావేజు నెం.2028/2007 ర్లు తీసుకొని నా క్లయింటు ది.26.08.2025న ఉ॥గం.11:00 సమయంలో వారి ఇంటి నుండి సల్లపాడు సబ్-రిజిస్ట్రారు వారి ఆఫీసు వద్దకు ఈ.సి.లు అప్లైచేయు నిమిత్తం మోటార్ సైకిలు పై వెళ్లు చుండగా సదరు పైన తెలిపిన ఒరిజినల్ లింక్ దస్తావేజులు ఎక్కడో పోయినవి. కావున సదరు పైన తెలిపిన ఒరిజినల్ లింక్ దస్తావేజులు నెం.1006/2014, 1007/2014, 1008/2014 మరియు 2028/ 2007ర్లు ఎవరికైనా దొరికినయెడల ఈ దిగువ తెలిపిన చిరునామాకు తెలియ జేయగలరు మరియు సదరు పైన తెలిపిన ఒరిజినల్ లింక్ దస్తావేజులు ఉపయోగించి ఎవరైనా ఎటువంటి లావాదేవీలు జరిపిన సదరు లావాదేవీలు నా క్లయింటును గాని, సదరు పైన తెలిపిన దస్తావేజులకు సంబందించిన ఆస్తిని గాని బైండుచేయుజాలవు మరియు సదరు వ్యక్తులు నా క్లయింటు తీసుకొను సివిల్ & క్రిమినల్ చర్యలకు భాద్యత వహించవలసి వస్తుంది.

యార్లగడ్డ రవి, న్యాయవాది.
జి.యం.సి.నెం.229, 3వ లైను, రాజేంద్ర నగర్,
గుంటూరు-6, సెల్: 77024 02777, 94404 31260

మహిళా సాధికారితకు పెద్దపీట

విశాలాంధ్ర-కారంపూడి: మహిళా సాధికారితకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. 'సూపర్ సిక్స్ – సూపర్ హిట్'లో భాగంగా శుక్రవారం స్థానిక ఆర్‌అండ్‌బి బంగ్లా ఎదుట ఏర్పాటు చేసిన స్త్రీ శక్తి – మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం విజయోత్సవ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నియోజకవర్గం నలుమూలల నుంచి 8 వేల మందికి పైగా మహిళలు తరలివచ్చి భారీ ర్యాలీతో సభలో పాల్గొన్నారు. మెయిన్ రోడ్డులో సాంస్కృతిక ప్రదర్శనలు, వినూత్న గజమాలతో మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే జూలకంటికి మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం వేదికపై గర్భిణీ స్త్రీలకు శ్రీమంత కార్యక్రమం నిర్వహించారు.

వివాదాస్పద నిర్మాణ స్థలం పరిశీలన

విశాలాంధ్ర-దుర్గి : వివాదాస్పద నిర్మాణ స్థలాన్ని శుక్రవారం తహశీల్దార్ బి.కిరణ్ కుమార్ పరిశీలించారు. మండల కేంద్రమైన దుర్గి పోలీసు స్టేషన్ ఎదురు ఇందిరమ్మ కాలనీకి వెళ్ళే దారిలో ఓ వ్యక్తి అక్రమ నిర్మాణం చేస్తున్నారని కాలనీవాసులు గురజాల ఆర్డీఓ మురళీకృష్ణకు వినతిపత్రం ఇచ్చిన సంగతి విదితమే. ఆర్డీఓ ఆదేశాలు మేరకు తహశీల్దార్ ఆ స్థలం వద్దకు వెళ్ళి స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్లు తీసుకుని కార్యాలయానికి రావాలని నిర్మాణ దారుడికి ఆయన సూచించారు. అలానే ఇందిరమ్మ కాలనీ రికార్డులు తీసుకుని రావాలని పంచాయతీ కార్యదర్శి టి.క్రిష్ణను ఆదేశించారు. తొలుత ఆయన కాలనీకి వెళ్ళి ఎన్ని గృహాలు ఉన్నాయి, అన్ని సమాజిక వర్గాలు ఉన్నారా అని వీఆర్వో కోటేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. కాల్వ నీళ్ళు పోకుండా అడ్డు గోడ కట్టంతో కాల్వ నీళ్ళు రోడ్డుపై ప్రవహిస్తుండటంతో అటుగా వెళ్ళేవారు తగాదా పడుతున్నారని, ఈ సమస్యను పరిష్కరించమని ఓ మహిళ తహశీల్దార్ వద్ద వేడుకుంది. ఈ సమస్యపై సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీ అందజేయాలని తహశీల్దార్ ఆమెకు సూచించారు.

అర్హులందరికీ సీఎంఆర్ఎఫ్ సాయం: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: అర్హులైన వారందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ సాయం అందిస్తున్నారని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. వైకాపా ప్రభుత్వం 5ఏళ్లలో చేసిన సాయాన్ని కూటమి ఏడాదిలో అధిగమించడమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. జగన్ రూ.10 లక్షల కోట్ల అప్పులు వారసత్వంగా ఇచ్చినా ఆగని సంక్షేమం, అభివృద్ధి, సీఎంఆర్ఎఫ్ సహాయ పంపిణీలే చంద్రబాబు-ఆయనకు మధ్య తేడా అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో 73 మంది లబ్ధిదారులకు రూ.38.43 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ

ఇప్పటివరకు రాష్ట్రంలో రూ. 500 కోట్లు పైగా, వినుకొండ నియోజక వర్గంలో 832 మంది లబ్ధిదారులకు రూ.5 కోట్ల 79 లక్షల 49 వేల 978 సీఎంఆర్ఎఫ్ సాయం చేశామన్నారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతూ.. సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో సంప్రదిస్తే తప్పక సాయం లభిస్తుందని భరోసా ఇచ్చారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగానే స్థానిక ప్రభుత్వాస్పత్రుల్లో మందుల్లేవు, మందులు అమ్ముకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే బొల్లాబ్రహ్మనాయుడు చేసిన ఆరోపణలపైనా జీవీ తీవ్రంగా స్పందించారు. దమ్ముంటే వచ్చి ఆ విషయం నిరూపించాలని సవాల్ చేశారు. విమర్శలు చేసే బొల్లా అతడి టీమ్‌లో ఎవరైనా ప్రభుత్వ ఆస్పత్రులకు వస్తే స్వయంగా వాళ్లకే అన్నీ నిరూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వినుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మురళి యాదవ్, బొంకూరి రోశయ్య, పీవీ సురేష్ బాబు, పెమ్మసాని నాగేశ్వరరావు, రియల్ ఎస్టేట్ జానీ, తదితరులు పాల్గొన్నారు.

ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

విశాలాంధ్ర-ఈపూరు : హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, రోజు వ్యాయామం, క్రీడల సాధన చేయాలని, క్రీడల వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలిగి రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో ఉన్న ధనలక్ష్మి వ్యాయామ కళాశాలలో హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జాతీయ క్రీడాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి ధనలక్ష్మి చుండు వెంకటరావు, ధనలక్ష్మి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నరసింహారావు, అధ్యాపకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని క్రీడాకారులందరికీ ధ్యాన్‌చంద్ స్ఫూర్తి అని కొనియాడారు.

గత మూడు రోజుల నుంచి జరిగిన ఆటల పోటీలలో విజయం సాధించిన విజేతలకు మాజీ అథ్లెటిక్స్, బ్యాంక్ ఆఫ్ బరోడా ఆఫీసర్ తూము లీల మస్తాన్‌రావు, కళాశాల కరస్పాండెంట్, సెక్రటరీ మేదరమెట్ల రామశేషగిరిరావు చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఆర్.బలరాం నాయక్, సిహెచ్ అరవింద్, ఎం.దాసు, ఏ.సాయి, ప్రసాద్, వ్యాయామ కళాశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంపై వైసీపీ విష ప్రచారం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: దివ్యాంగుల పింఛన్ల విషయంలో వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ప్రభుత్వ కష్టార్జితంతో ఇచ్చే పింఛన్లు పేదవాళ్లకు దక్కాలనేదే కూటమి ప్రభుత్వ అభిమతం అని చెప్పారు. వైసీపీ నేతలు, సోషల్ మీడియా కార్యకర్తలు కూటమి ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని విషం చిమ్ముతున్నారని వెల్లడించారు. అర్హులైన వారికి పింఛన్లు అందజేయాలని చూస్తుంటే వైసీపీ తప్పుడు ప్రచారాలకు పాల్పడుతుందన్నారు.

రాయితీపై రైతులకు డ్రోన్లు

విశాలాంధ్ర-తుళ్లూరు: వడ్డమాను గ్రామానికి చెందిన చంద్రన్న కిసాన్ డ్రోన్ గ్రూప్‌కు చెందిన రైతు పారా బుజ్జి గ్రూప్ సభ్యులకు డ్రోన్‌ను 80 శాతం రాయితీపై మండల వ్యవసాయ శాఖాధికారి పి.సంధ్యారాణి గురువారం అందజేశారు. డ్రోన్‌ను యూనియన్ బ్యాంక్, అనంతవరం బ్రాంచ్ మేనేజర్ కె చిట్టిబాబు, డ్రోగో డ్రోన్స్ కంపెనీ రిప్రజెంటేటివ్ పృథ్వి పరిశీలించారని, డ్రోన్ ఖరీదు రూ.9,80,000లు కాగా సబ్సిడీ రూ.7,84,000 (80శాతం)లని సంధ్యారాణి తెలిపారు.

బాధితులకు అండగా సీఎం సహాయనిధి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : కార్పొరేట్ స్థాయి వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో సత్తెనపల్లి నియోజకవర్గంలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఆయన అందచేశారు. సత్తెనపల్లి రూరల్ మండలం నందిగామ గ్రామానికి చెందిన గొట్టిపాటి శ్రీనివాసరావుకు రూ.1,06,239లు, రెంటపాళ్ళ గ్రామానికి చెందిన నంబూల జస్వంత్‌కు రూ.79,698లు, సత్తెనపల్లి

పట్టణానికి చెందిన సాకి అమర వాణికు రూ.62,729లు, రాజుపాలెం మండలం కోట నెమలిపూరి గ్రామానికి చెందిన వేపూరి రామయ్యకు రూ.58,714లు చెక్కులను సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ లబ్ధిదారులకు అందించడం జరిగింది. కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గందరగోళంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర - వినుకొండ : మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. సానిటరీ ఇన్స్పెక్టర్ ఎస్కే ఇస్మాయిల్ ఎజెండాలో పొందుపరచిన 36 అంశాలను చదివేందుకు ప్రారంభించగా, ఎనిమిదవ వార్డు వైసీపీ కౌన్సిలర్ పి.బ్రహ్మయ్య అడ్డు తగిలి మాట్లాడుతూ ఆగస్టు 15న తన వార్డు పరిధిలోని సచివాలయంలో జండా ఆవిష్కరణకు తనను ఎందుకు పిలవలేదంటూ అధికారులపై ఆగ్రహించారు. ప్రజలు ఓట్లు వేసి మమ్మల్ని గెలిపించారని, ప్రోటోకాల్ పాటించకుండా ఎవరెవరినో పిలిచి జెండా ఆవిష్కరణ

కార్యక్రమాలు నిర్వహించారు. ఇది సరైన పద్ధతి కాదంటూ ఆగ్రహించారు. అలాగే వైసిపి వైస్ చైర్మన్ బేతం గాబ్రియేలు, గంటా కాలేషా, రాజేష్ ఖన్నా, ఎమ్. ఎస్. కె. భాషా, మొత్తం పది మంది వైసీపీ కౌన్సిలర్లు అధికారులపై ఆగ్రహించారు. మున్సిపల్ సమావేశాలకు తామెంతో సహకరిస్తున్నామని, అభివృద్ధి కోసం పార్టీలను చూడకుండా సహకరిస్తున్నామని, ప్రోటోకాల్ పాటించకుండా మమ్మల్ని దూరం పెడుతున్నారని వారు ఆగ్రహించారు. ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్న గాంధీ విగ్రహాన్ని తొలగించి రోజులు గడుస్తున్నప్పటికీ అక్కడ విగ్రహం ఎందుకు ఏర్పాటు చేయలేదని వైసిపి కౌన్సిలర్లు మండిపడ్డారు. గాంధీ జయంతి నాటికి అక్కడ విగ్రహం ఏర్పాటు చేసి గాంధీ చౌక్ సెంటర్ గా పేరు పెట్టాలని వారు డిమాండ్ చేస్తూ, సమావేశం బహిష్కరించి వెళ్లిపోయారు. కాగా వాకౌట్ చేసి వెళ్లిపోయిన వైసిపి సభ్యులు సంతకాలు చేసి ఉండటంతో, ఉన్న సభ్యుల తోటి చైర్మన్ దస్తగిరి సమావేశం నిర్వహించి. అజెండాలో పొందుపరిచిన అంశాలన్నింటినీ సమావేశం ఆమోదిస్తున్నట్లు ప్రకటించారు. s

PIDUGURALLA MUNICIPALITY

E-Procurement Notice

Tender Notice No.278/PDRL/2025-26/E1, Dt : 29-08-2025

1	DMFT Grant and BPS Funds No.of Works/ Value	04 Nos/Rs.115.72 lakhs
2	Bid Document Download Starting Date & Time	29-08-2025 at 01:30 P.M
3	Bid Document Download End Date & Time	12-09-2025 at 03:00 P.M
4	Bid Submission Closing Date & Time	12-09-2025 at 04:00 P.M
5	Commercial Bid Opening Date & Time	12-09-2025 at 04:01 P.M

E-Tender Website: http//tender.apeprocurement.gov.in/

E-Mail ID for clarifications / Communication pdrl_mplty@yahoo.com

Sd/- I.Srinivasulu, Commissioner,
Piduguralla Municipality: PIDUGURALLA

CHILAKALURIPET MUNICIPALITY

ROC.No : 370/Works/2022/E1 Date : 29-08-2025

E-Procurement Notice

I 1. Number of Works 39 (New- 36 & Recall-3)
2. Estimate Contract Value : Rs. 2,51,53,794/-
3. Name of Work : Providing CC Road, Construction of CC drains and RCC culverts, BT Patch Works, Providing 110mm HDPE pipe line and various sin Works in Chilakaluripet Municipality under BPS LRS Grant and General funds
4. Bid Document Downloading Starting Date : 30-08-2025 11.00 AM
5. Last date and time for receipt of Bids : 06-09-2025 4.00 PM
6. Opening date and time : 06-09-2025 4.30 PM
7. Name and Address of the Office : Sri.P.Srihari Babu, Commissioner, Chilakaluripet Municipality Ph : 08647- 253994. 9849906585

For other details visit https:\tender.apeprocurement.gov.in

స్వచ్ఛ భారత్..... స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్..... స్వచ్ఛ చిలకలూరిపేట

Sd/- Commissioner
Chilakaluripet Municipality

పోలీసు స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-నాదెండ్ల: పెండింగ్ కేసులను తగ్గించాలని, దొంగతనం కేసులలో కోల్పోయిన ప్రాపర్టీ రికవరీపై దృష్టి సారించాలని, ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజలకు మరింత చేరువ కావాలని జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు కోరారు. శనివారం నాదెండ్ల పోలీసు స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన పిటిషన్లను త్వరితగతిన విచారించి పూర్తి చేయాలని ఆదేశించారు.

పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి, సిబ్బంది పనితీరును, మొత్తం రికార్డులను, ఎఫ్ ఐఆర్ల ఇండెక్స్, కేసు డైరీలను, రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ చిలకలూరి పేట రూరల్ సర్కిల్ సిఐ బి సుబ్బానాయుడు, నాదెండ్ల ఎస్సై పుల్లారావుకు పలు సూచనలు చేశారు. విచారణలో ఉన్న కేసుల యొక్క పురోగతి, దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నది మొదలగు అంశాలను గూర్చి క్షుణ్ణంగా పరిశీలించారు. దర్యాప్తులో ఉన్న కేసులలో సత్వరమే దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని, తగిన సూచనలు సలహాలను చేశారు. క్షేత్ర స్థాయిలో పని చేసే సిబ్బందే వ్యవస్థకు వెన్నెముక అని తెలియజేసారు.

విశాలాంధ్ర

శనివారం 30 ఆగస్టు। 2025

'సుమేధ'లో తెలుగు భాషా, క్రీడా దినోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక ఎన్జీజీవోస్ కాలనీలోని సుమేధ హైస్కూల్‌లో గిడుగు రామమూర్తి పంతులు జన్మ దినం సందర్భంగా తెలుగు భాష దినోత్సవం, మన జాతీయ క్రీడ హాకీ నందు దేశానికి ఎన్నో ఒలింపిక్ స్వర్ణాలు సాధించి పెట్టిన క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు తెలుగు తల్లి వేషధారణ, తెలుగు సాంప్రదాయ దుస్తులైనటువంటి చీర, పంచకట్టులో అలరించారు.స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మన మాతృభాషను గౌరవించుకోవాలని తెలియచేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ కె.రాంబాబు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థి దశలో తెలుగు భాషను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: విద్యార్థి దశలో మాతృభాషను అభ్యసించడం తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు ప్రోత్సహించటం ద్వారా వారిలో మనోవికాసం కలిగి ఇతర భాషలతో పాటు ప్రపంచ జ్ఞానాన్ని అందిపుచ్చుకుం టారని విద్యా భారతి విద్వత్ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి బైరిశెట్టి మల్లికార్జునరావు పేర్కొన్నారు. స్థానిక నగరంపాలెం ప్రజ్ఞ విద్యాసంస్థలలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత వ్యవహారిక భాష పితామహులు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న మేక్ మై బేబీ జీనియస్ సంస్థ వ్యవస్థాపకులు భాస్కర్ రాజు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అంతరించిపోతున్న భాషల్లో తెలుగు ఒకటి ఉండటం బాధాకరమని దానిని తల్లిలా కాపాడుకునే బాధ్యత వర్తమాన సమాజంపై, విద్యాసంస్థలపై మాత్రమే ఉన్నదన్నారు. కరస్పాండెంట్ నాయుడు చక్ర నాగ్ మాట్లాడుతూ మాతృభాష పై పట్టు ద్వారా ఆంగ్లం హిందీ భాషలపై ఆసక్తి కలిగేలా విద్యార్థులకు ఆసక్తి కలిగేలా ప్రోత్సహిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది చంద్రశేఖర్, ప్రిన్సిపల్ నాయుడు కోటేశ్వరరావు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తన్నీరు శివశంకర్‌కు సేవామౌళి పురస్కారం

విశాలాంధ్ర-తెనాలి : విశేషమైన సేవలతో అందరి అభిమానాన్ని చూరగొంటున్న పట్టణానికి చెందిన సత్యం శివం సుందరం సామాజిక సేవా కేంద్రం వ్యవస్థాపకులు తన్నీరు శివశంకర్‌కు 2025 సంవత్సర సేవామౌళి విశిష్ట పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు నగరం మండలం పూడివాడకు చెందిన వేణుగోపాల సేవా శ్రమం వారు తెలిపారు. త్వరలో జరగనున్న కార్యక్రమంలో పూడివాడలోని సంతాన వేణుగోపాలస్వామి దేవస్థాన ప్రాంగణంలో ఈ పురస్కారాన్ని అందచేయనున్నట్లు కమిటీ సభ్యులు మొవ్వా వృషాద్రిపతి, మొవ్వా సరోజనాయుడు, మొవ్వ వెంకట నగరాయలు, మొవ్వ వేణుపాణి, పద్యాల గోపీచంద్ర స్వామి, తన్నీరు రాజా మిహీరాక్ష ప్రసాద్‌లు తెలిపారు.

కన్నా విద్యాసంస్థలలో మాతృభాషా దినోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక పాత గుంటూరు బొడ్డు రాయి వీధిలో గల కన్నా పాఠ శాలలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో ఆసక్తిగా పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు. తెలుగు భాష కళామతల్లి ని కీర్తిస్తూ విద్యార్థినిలు ప్రదర్శించిన నృత్య రూపకం విశేషంగా ఆకట్టుకున్నది. ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్రాంత డిప్యూటీ కమిషనర్ ఆఫ్ కమర్షియల్ టాక్సెస్ డాక్టర్ కె చంద్రశేఖర్ మాట్లాడుతూ అమ్మ భాష మాధు ర్యాన్ని చూరగొంటు ఇతర భాష లపై ఆసక్తి పెంచుకోవాలని కోరారు. కన్నా విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ కన్నా మాస్టర్ మాట్లాడుతూ తెలుగు భాషను అన్ని స్థాయిలలో ప్రోత్స హిస్తున్నట్లు వివరించారు. ఉపా ధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

CHANGE OF SURNAME

I, **KOGANTI MADHAVI** (Old Name), W/o. Mangamuri Sivarama Krishnaiah, R/o. D.No. 4-24-4/1, Gaddi Pati Vari St., Near SBI Bank, Ithanagar, VTC, Tenali, Guntur Dist. A.P. I have changed my surname as **MANGAMURI MADHAVI** (New Name). Here after my name is known as **MANGAMURI MADHAVI,** W/o. Mangamuri Sivarama Krishnaiah.

నైపుణ్యాలను పెంపొందించుకుని పోటీ పరీక్షల్లో నెగ్గాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కౌండిన్య ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో ఆ వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షతన 'విద్యావేత్తల సమావేశం శుక్ర వారం జరిగింది. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్సీ కెవెస్ లక్ష్మణరావు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లా డారు. ఉద్యోగ సాధనలో పోటీతత్వం గణనీయంగా పెరుగుతున్న నేటి పరిస్థితుల్లో కంప్యూటర్ పరి జ్ఞానం, స్పోకెన్ ఇంగ్లీష్, అర్థమెటిక్, రీజనింగ్, కరెంట్ ఎఫైర్స్‌లలో నైపుణ్యాలను పెంపొందించ ుకోవడం ద్వారానే విజేతలుగా నిలవగలరని అన్నారు. గత 20 సంవత్సరాలుగా రూ.2కోట్లకు పైగా ప్రతిభ గల పేద విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్స్ ఇవ్వడం, దాదాపు రూ.7కోట్లు విరాళాలు సేకరించి కౌండిన్య ఐఏఎస్ అకాడమీ నిర్మించడం అభినందనీయమని కొనియాడారు. కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ ఇవి నారాయణ మాట్లాడుతూ సమాజంలోని బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి, నైపుణ్యాలను పెంపొం దించుకుంటేనే సమాజ ప్రగతి సాధ్యమవుతుం దన్నారు. కౌండిన్య ఐఏఎస్ అకాడమీలో త్వరలో అది తక్కువ ఫీజులతో కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణను అందిస్తామని తెలిపారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ నగరంలోని సేవా తత్పరత గల సంస్థలన్నిటినీ సమీకరించి వాటి అభివృద్ధి కోసం జనచైతన్య వేదిక కృషి చేస్తుందని, దీనిలో భాగంగా కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కార్యకలా పాల్లో భాగస్వామ్యం అవుతున్నామని తెలిపారు. ప్రముఖ విద్యావేత్త కన్నా మాస్టర్, ధనుంజయ రెడ్డి, చంద్రశేఖర్, పి.శ్రీనివాసులు, డాక్టర్ టి.సేవ కుమార్, అవధానుల హరి, కొండా శివరామిరెడ్డి, కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నేతలు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర-మంగళగిరి : తెలుగు భాషా దినోత్సవం సంద ర్భంగా మంగళగిరిలోని నిర్మల ఫార్మసీ కళాశాలలో ఘనంగా కార్యక్రమాలు జరిగాయి. జాతీయ సేవా పథకం, లైబ్రరీ సెల్, మంగళగిరి సాహితీ కళావేదికల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'నాకు నచ్చిన తెలుగు సాహితీవేత్త' అనే అంశంపై విద్యార్థులు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ముగింపు వేడుకలో మంగళగిరి సాహితీ కళావేదిక కన్వీనర్ గుత్తికొండ ధనుంజయ రావు, మానవతా వేదిక కన్వీనర్ గోలి మధు విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. అలాగే ప్రజా గాయకుడు కంచర్ల కాశయ్య, మానవ వికాస మండలి అధ్యక్షులు రేఖా కృష్ణార్జునరావు విద్యార్థులను ప్రోత్సహించారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా డాక్టర్ లక్ష్మయ్య, రత్న మంజుల, ప్రశాంతి వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ బి.పాముల రెడ్డి సాహితీ కళావేదికకు ధన్యవాదాలు తెలిపారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ జి.నిర్మల జ్యోతి అందజేశారు. కార్యక్రమం విజయవంతం కావడంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రేఖా నరేష్ బాబు, లైబ్రరీ సెల్ కోఆర్డినేటర్ షేక్ రేష్మ, స్టూడెంట్ కోఆర్డినేటర్లు యు.భవ్య, సిహెచ్.శ్రావణ సంధ్య, నాగేశ్వరరావు, రవితేజ, రాజానందిని విశేష కృషి చేశారు.

విశాలాంధ్ర-తాడేపల్లి : కుంచన పల్లి అరవింద స్కూల్‌లో తెలుగు భాషా దినోత్సవం, క్రీడా దినో త్సవం శుక్రవారం ఘనంగా జరి గింది. విద్యార్థులు గిడుగు రామ్మూర్తి గురించి జీవిత విష యాలు, తెలుగు భాష గొప్పదనం తెలిపే చార్ట్‌లు తయారుచేసి ప్రదర్శన బోర్డులలో ఉంచారు. క్రీడా దినోత్సవం పురస్కరించుకొని మేజర్ ధ్యాన్‌చంద్ జీవిత విశేషాలు, క్రీడల వలన లాభాలు తెలిపే చార్ట్‌లతో పాటు ఆట వస్తువులను ప్రదర్శన నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఇంద్రాణి కోఆర్డినేటర్ పద్మ, ప్రధానోపాధ్యాయులు రవిశంకర్ తెలుగు భాషా, క్రీడా దినోత్సవం విశిష్టతను తెలియజేశారు. చిన్నారులు వీక్షకులను అలరించారు. పీటీ శ్రీనివాస్ సభ పూర్తయిన తర్వాత ఆటల పోటీలు నిర్వహించారు.

బడిలో చేరిన వలస కార్మికుల పిల్లలు

విశాలాంధ్ర-తుళ్లూరు: రాజధాని నిర్మాణానికి వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కార్మికుల పిల్లలు ఉపాధ్యాయుల చొరవతో బడిలో చేరారు. మండలంలోనినెక్కల్లు ఎంపిపి పాఠశాలలో చేరిన కార్మికుల పిల్లలకు ఎంఈఓ 1 ఎన్ అజయ్ కుమార్ స్కూల్ బ్యాగ్, యూనిఫామ్, షూ, పుస్తకాలు అందజేశారు. వలస కార్మికుల పిల్లలను బడిలో చేర్పించేందుకు కృషి చేసిన నెక్కల్లు ఎంపిపి స్కూల్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ ఆదినారాయణ, ఉపాధ్యాయులు పి దేవకి, సిఆర్‌పి పి ఆనందరావును ఎంఈఓ అభినందించారు.

సిబార్ కళాశాలలో క్వాంటమ్ వ్యాలీ ఇంటర్నల్ హ్యాక్‌థాన్

విశాలాంధ్ర-పెదకాకాని : తక్కె ళ్ళపాడు సిబార్ దంత వైద్య కళా శాలలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో జరుగు తున్న అమరావతి క్వాంటమ్ ఇంటర్నల్ హ్యాక్ థాన్ 2025 నిర్వహించినట్లు కళాశాల డీన్ డాక్టర్ కృష్ణ ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ బీవీ రమణారెడ్డి తెలియజేశారు. ఈ హ్యాక్ థాన్‌లో 3 జట్లుగా 18 మంది విద్యార్థులు పాల్గొన్నారని, వారిలో ఎంపిక చేసిన రెండు జట్లు సెప్టెంబర్ సెమీఫైనల్స్‌లో పాల్గొంటారని తెలియజేశారు. క్వాంటమ్ సాంకేతిక పరిజ్ఞానంలో అనుభవం కలిగిన క్వాంటమ్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రూషికేష్ ఉబాలే, ప్రముఖులు హ్యాక్ థాన్‌కు న్యాయనిర్ణేతలుగా వ్యవహరిం చారు. సెమీ ఫైనల్స్‌కు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

యూఎస్ఆర్‌బీ అవార్డుకు రాజశేఖర్ ఎంపిక

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : యూఎస్‌లో బల్విన్ట్ గ్రూపు చీఫ్ డిజిటల్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్‌గా పని చేస్తున్న కాళహస్తి రాజశేఖర్‌కు అమెరికాలో అత్యంత ప్రతిష్టాత్మ కమైన ఆర్బి-2025 అవార్డు దక్కించుకున్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక బృందావన్ గార్డెన్స్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో విశ్రాంత పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాళహస్తి సత్యనారాయణతో కలిసి ఆయన మాట్లాడారు. అమెరికాలో ఎంతో ప్రతిభా పాటవాలను ప్రదర్శించిన టెక్నాలజీ లీడర్లకు ఈ అవార్డు లభిస్తోంది. బల్విన్ గ్రూపు 1.4 బిలియన్ డాలర్ల సంస్థగా ఎదగడంలో రాజశేఖర్ కాళహస్తి పాత్ర కీలకమనే చెప్పాలి. ఈ సందర్భంగా ఆయన్ను పలువురు సత్కరించారు.

అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్ పోటీలకు విజ్ఞాన్ నిరుల విద్యార్థినిలు



విశాలాంధ్ర-గుంటూరు కలె క్టరేట్ : భవిష్యత్ సాంకేతిక తలలో రాష్ట్రాన్ని ముందం జలో నిలిపేందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు 'అమరా వతి క్వాంటమ్ వ్యాలీ'ని ప్రారంభించారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఏపీఎస్‌సీహెచ్‌ఈ సంయుక్తంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్-2025(ఏపీక్యూహెచ్-2025)ను నిర్వహిస్తున్నాయి. దీనిలో భాగంగా జేఎన్టీయూకే విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గుంటూరులోని విజ్ఞాన్ నిరుల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఫర్ ఉమెన్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్నల్ హ్యాకథాన్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాధిక ప్రారంభించారు. డీన్ ఆర్అండ్‌డీ డాక్టర్ వి.లక్ష్మణ్ నారాయణ విద్యార్థుల ఉత్సాహాన్ని అభినందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన బృందాలు రాష్ట్ర స్థాయి ఏపీక్యూహెచ్-2025 పోటీలకు పంపించనున్నారు. ఎస్‌పీఓసీ డాక్టర్ సత్య సందీప్ పాల్గొన్నారు.

నెహ్రూనికేతన్‌లో జాతీయ క్రీడా దినోత్సవం



విశాలాంధ్ర-తెనాలి : భారత హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడాదినోత్సవాన్ని స్థానిక బోస్‌రోడ్డులోని నెహ్రూ నికేతన్ పాఠశాలలో శుక్రవారం ఉదయం ఘనంగా జరిపారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళీ కాంత్ వి దాసరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి గీతాకాంత్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మురళీ కాంత్ మాట్లాడుతూ భారత హాకీ జట్టుకు 1928, 1932, 1936 ఒలింపిక్స్‌లో బంగారు పతకాలు సాధించడంలో మేజర్ ధ్యాన్‌చంద్ కీలక పాత్ర పోషించారని ఆకారణంగా ఆయనను "హాకీ విజార్డ్" అని పిలుస్తారని అన్నారు. గొప్ప క్రీడాకా రుడుగా పేరు తెచ్చుకున్న ధ్యాన్‌చంద్ గౌరవ సూచకంగా భారతీయ క్రీడాకారులు ప్రతి సంవత్సరం అతని జయంతి రోజైన ఆగస్టు 29 న జాతీయ క్రీడా దినోత్సవాన్ని వేడుకగా జరుపుకుంటున్నట్లు మురళీకాంత్ తెలిపారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి గీతాకాంత్ మాట్లాడుతూ యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడానికి, ధ్యాన్‌చంద్ గొప్పతనాన్ని గుర్తుచేయడానికి జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరు పుతున్నట్టు తెలిపారు. బాలబాలికలు, ఉపాధ్యా యుడు పాల్గొని మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

యూరియా కుంభకోణం పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ఏకొండూరు : రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి కొంత మంది వ్యవసాయశాఖ అధికారులు ఆర్ఎస్కే కేంద్రాల ద్వారా రైతులకు అందించాల్సిన యూరియాను దొడ్డిదారిన పంపిస్తున్న వైనం ఇది. ఎన్టీ ఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో యూరియాను స్వయాన మండల వ్యవ సాయ శాఖ అధికారి ఆగస్టు 8, 9 తేదీ లలో ఎ కొండూరు ఆర్ ఎస్ కే కేంద్రానికి, చీమలపాడు ఆర్ఎస్కే కేంద్రానికి ఆగస్టు 10న మార్క్‌ఫెడ్ ద్వారా వచ్చిన 30 టన్నుల యూరియాను ప్రైవేట్ ఎరు వులు దుకాణాలకు తరలించడంపై చీమలపాడు గ్రామంలో గురు వారం టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు భారోతు పీక్లా నాయక్, పీఏసీఎస్ అధ్యక్షుడు బెజవాడ శంకర్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఎస్టీ సెల్ ప్రధానకార్యదర్శి భీమా నాయక్‌లు స్థానిక పత్రికా విలేకరు లతో సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది స్వర కాలంలో రైతులకు అన్నదాత సుఖీభవ లాంటి విస్తృతమైన పథకాలతో రైతులకు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి సీఎం చంద్రబాబు ఆలోచనలకు తూట్లుపొడిచే విధంగా మండల వ్యవసాయ శాఖ అధికారి వ్యవహరిస్తున్నారని, మండలంలో ఆర్ఎస్కే కేంద్రాలలో నిల్వచేసి అమ్మవల సిన యూరియాను ప్రైవేట్ వ్యాపార స్తులకు అప్పచెప్పడంపై అధికారి తీరును తప్పుబట్టారు. ఏదిఏమైనప్పటికీ ఈ వ్యవసాయశాఖ అధికారి ప్రైవేట్ ఎరువుల దుకాణాలకు యూరియా పంపడం వల్ల ఎవరికి చెడ్డ పేరువస్తుందని ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి, లోకల్‌గా ఉన్న నాయ కులకు కూడా ఈ అధికారి వల్ల చెడ్డ పేరువస్తుందన్నారు. ఒకటి రెండు సార్లు యూరియా నిల్వలపై స్థానిక నాయకులమైన మేము వ్యవసాయశాఖ అధికారిని అడిగితే అసలు యూరియా నిల్వలు అసలు లేవని సమాధానం చెప్పిన ఈ వ్యవసాయ శాఖ అధికారి దొడ్డి దారిన ప్రైవేట్ దుకాణాలకు యూరి యాను ఎల పంపారన్నారు. రైతులు ఒక పక్క యూరియా కోసం అధికారులు చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ ఉంటే ఈ అధికారి మాత్రం తనదైన శైలిలో యూరి యాను పక్కదారి దారి పట్టించారని రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువచ్చే ఇటు వంటి వ్యవసాయ శాఖ అధికారిపై జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ ఉన్నతా ధికారులు చర్యలు తీసుకొని రైతులకు ఆర్ఎస్కే కేంద్రాల ద్వారా సొసైటీల ద్వారా యూరి యాను ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

పసుమర్తిశేషబాబుకు గిడుగు రామ్మూర్తిపంతులు అవార్డు

విశాలాంధ్ర-కూచిపూడి: ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యులు, నాట్య ప్రయోక్త డాక్టర్ పసుమర్తి శేష బాబు (కూచిపూడి-హైదరాబాద్) ను తెలుగు భాషా దినోత్సవం సంద ర్భంగా గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు అవార్డు వరిం చింది. ఈ సమాచా రాన్ని శ్రీ సిద్దేంద్ర యోగి కూచిపూడి నాట్యకళాపీఠం ఉప ప్రధానాచార్యులు డాక్టర్ చింతా రవి బాలకృష్ణ శుక్రవారం స్థానిక విలేకరులకు తెలిపారు. కూచి పూడి నాట్యసంప్రదాయ కుటుంబానికి చెందిన కేంద్ర సం గీత నాటక అకాడమీ ఠాగూర్ రత్నఅవార్డు గ్రహీత, యక్ష గాన కలపతి, పీవీ జి కృష్ణశర్మ కుమారుడైన డాక్టర్ శేషు బాబుకు గిడుగు రామ్మూర్తి పంతులు అవార్డు పొందారు. ఈ అవార్డు కిందపార్టీకి రూ.25వేలు నగదు, శాలువా, మెమొ ంటో అందజేశారని వివరించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యువజన అభ్యుదయం, పర్యాటక, సాంస్కృతిక శాఖ ఆధ్వ ర్యంలో ఈ కార్యక్రమాన్ని పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పర్యవేక్షణలో నిర్వహించినట్లు పేర్కొన్నారు. పేరెన్నికగన్న డాక్టర్ పసుమర్తి శేష బాబు తో పాటు వివిధ కళలలో నిష్ణాతులైన మరొక 13 మందిని రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసి సత్కరించినట్లు బాలకృష్ణ పేర్కొన్నారు.

ఎడతెరిపి లేని వర్షం - నేతల పరామర్శ

విశాలాంధ్ర-విస్సన్నపేటటౌన్: విస్సన్నపేటలో బుధవారం తెల్లవారుజాము నుంచి గురువారం సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురవటంతో జనజీవనం స్తంభించింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రధానంగా ఎన్టీఆర్ కాలనీ, ద్వారకానగర్, బీసీ కాలనీ, తిరుపతమ్మపేట, చింతకుంట, కందకం బజారు, ఎస్సీ వాడల్లోని పలు ప్రాంతాల్లో వీధులు, నివాసగృహాలు వరద నీట మునిగాయి. మురుగునీటి కాలువల నిర్వహణలో లోపం కారణంగా వరదనీరు ఒక్కసారిగా పొంగి జనా వాసాల్లోకి చేరింది. మరోవైపు అధికార పార్టీ నేతలు వరద కారణంగా నీట మునిగిన ప్రాంతాల్లో పర్యటించి, ప్రజల ఇబ్బందులు తెలుసుకున్నారు. నెక్కలపు శ్రీనివాస రావు, వి.వేమన, రామకృష్ణ(లలిత) తదితరులు వరద ప్రాంతాలు సంచరించినవారిలో ఉన్నారు. అధికారులు, సిబ్బంది వరద నీటిని దిగువ ప్రాంతాలకు మళ్లించే చర్యలు చేపట్టారు.

శామ్‌సంగ్ నుంచి మొబైల్ సిటీ టెక్నాలజీస్ పోర్ట్‌ఫోలియో

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు అతి పెద్ద వినియోగదారుల ఎలక్ట్రానిక్ బ్రాండ్ శామ్‌సంగ్, తన అనుబంధ సంస్థ శామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ కో. లిమి టెడ్ ద్వారా, న్యూరోలాజికా సహకారంతో, భారతదేశంలో తదుపరి తరం మొబైల్ సిటీ ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. శామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ కో. లిమిటెడ్, ఆధునిక మెడికల్ ఇమేజింగ్ టెక్నాలజీలలో ప్రపంచ నాయకుడిగా, డయాగ్నొస్టిక్, ఇంటర్వెన్షనల్ రేడి యాలజీని మార్చడానికి ప్రత్యేకంగా రూపొందించిన ఈ తదుపరి తరం వ్యవస్థలను అందిస్తుంది. ఇవి మొబిలిటీ, ఏఐ-సహాయక సామర్థ్యం, రోగి-మొదటి రూపకల్పనను మిళితం చేస్తూ, ఆరోగ్య సంరక్షణ ప్రదాతలకు ఎప్పుడైనా, ఎక్కడైనా న్యాయమైన సేవను అందించడానికి సాధికారత కల్పిస్తాయి. కొత్తగా ప్రవేశపెట్టిన ఉత్పత్తి శ్రేణి పరికరాలు ఆసుపత్రులు, ప్రత్యేక కేంద్రాల వివిధ క్లినికల్ అవసరా లను తీర్చడానికి ప్రత్యేకంగా రూపొందించబడ్డాయి. అన్ని ఆసుపత్రుల్లో, ప్రత్యేకంగా సేవలు తక్కువగా లభించే ప్రాంతాల్లోనూ, ఈ వ్యవస్థల ఉపయోగాన్ని సాధ్యం చేయడంతో, భారత్‌లో ఆధునిక ఇమేజింగ్ సేవలకు సమాన అవకాశం కల్పించడానికి శామ్‌సంగ్ ముందడుగు వేస్తోంది.

జాతీయ క్రీడా దినోత్సవం

విశాలాంధ్ర-తిరువూరు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముష్టికుంట్లలో జాతీయ క్రీడా దినో త్సవం, తెలుగు భాష దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయ, ఉపాధ్యా యనీలు శుక్రవారం ఘనంగా వేడుక నిర్వహిం చారు.పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మేజర్ ధ్యాన్‌చంద్ కి, గిడుగు వెంకట రామమూర్తికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీవీ వీరభద్ర రావు పూలమాలలు వేసి వారి ప్రాముఖ్యతని వారి గొప్పతనాన్ని విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. విద్యార్థిని విద్యార్థులకు వివిధ రంగాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు యన్.ప్రసాద్ ని, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.కృష్ణ ప్రసాద్ నాయక్ ను ఉపాధ్యాయులు విద్యార్థులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉపాధ్యాయనీలు, సిబ్బంది పాల్గొన్నారు.

లివర్ వ్యాధిగ్రస్తురాలికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పెదన: లివర్ సంబంధిత వ్యాధి తో గత ఆరు నెలలుగా ఇబ్బందులు పడుతూ తన వైద్య ఖర్చులకు కూడా స్తోమత లేదని తెలుసుకుని సుఖీ భవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ సంస్థ చైర్మన్ అద్దంకి నాగ శంకర్ ఆధ్వర్య ంలో ప్రముఖ వ్యాపారవేత్త పడమట సాగర్ సహకారంతో కొంత ఆగదును ఆర్థిక సాయం కింద అందిం చామన్నారు. ఈ మేరకు గుడ్లవల్లేరు మండలం గాదెపూడి గ్రామస్తురాలు మా గుళ్ళు లక్ష్మి అనే లివర్ వ్యాధి గ్రస్తురాలికి ఆర్థిక సాయంగా రూ.5వేలు నగ దును అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ నాగ శంకర్ మాట్లా డుతూ సుఖీభవ ఫౌండేషన్ ఏర్పడినాటి నుండి అనేకమంది దాతల సహకా రంతో ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. పేదవారికి ఆకలి తీర్చే కార్యక్రమాలు వివిధ రకాల వ్యాధులతో బాధపడుతూ వైద్యానికి స్తోమత లేని వారికి నగదు సహాయాలు ఇలా అనేక కార్యక్రమాలు చేస్తున్నామన్నారు.

లక్ష్మయ్య వాగును ఎమ్మెల్యే పరిశీలన

విశాలాంధ్ర-కంచికచర్ల : కంచికచర్ల మండలం చెవిటికల్లు గ్రామంలో గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వలన లక్ష్మయ్య వాగు ఉధృతిగా ప్రవహించింది. ఈ సంద ర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య పరిస్థితిని స్వయంగా పర్యవేక్షించారు. వాగు ఉధృతి కారణ ంగా గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంతో సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా సమగ్రంగా చర్చించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశం చారు. అదేవిధంగా గ్రామంలో నీటి నిల్వల వలన జ్వరాలు, అంటువ్యాధులు వ్యాపించకుండా తక్షణమే శుభ్రతా చర్యలు చేపట్టాలని, గ్రామంలో ఆరోగ్య సిబ్బందిని మరింతగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలకు సకాలంలో వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజల ఆరోగ్యం,భద్రత పట్ల ఎల్లప్పుడూ శ్రద్ధ చూపే విధంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సౌమ్య గారు మరల తన కర్తవ్య నిబద్ధతను చాటుకున్నారు. కార్యక్రమంలో కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు మరియు కూటమి నేతలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

కలవపాముల పీఏసీఎస్ సీఈఓ, అసిస్టెంట్ పై కేసు నమోదు

విశాలాంధ్ర-ఉయ్యూరు: కలవపాముల ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘంలో యూరియా అమ్మకాల్లో అవ కతవకలకు సంబంధించి సంఘం సీఈవో రోజారమణి, సేల్స్‌మెన్ నాగదుర్గపై 6ఏ కేసు నమోదు చేసినట్టు వ్యవ సాయ శాఖ గన్నవరం అసిస్టెంట్ డైరెక్టర్ సునీల్ శుక్రవారం తెలిపారు. సంఘానికి వచ్చిన యూరియా అమ్మకాలకు సంబంధించి బిల్లుల్లో దిద్దుళ్లు, కొందరు రైతుల పేరిట డూప్లికేట్ బిల్లులో యూరియా తీసుకున్నట్టు చూపించడంతో అవకతవకలు జరిగాయాని వచ్చిన ఆరోపణలపై వ్యవ సాయ, పౌరసరఫరాల శాఖ, రెవిన్యూ అధికారుల బృందం మూడు రోజుల పాటు రికార్డులు, బిల్లుపుస్తకాలు తనిఖీ చేసిన అధికారులకు యూరియా అమ్మకాల్లో అవకతవకలు జరిగినట్టు నిర్ధారణ కావ డంతో ఇద్దరిని బాధ్యులను చేస్తూ 6ఏ కేసు నమోదుచేసి, తగిన చర్యలకు సహకార శాఖ అధికారులకు నివేదిక ఇచ్చినట్టు తెలిపారు. సంఘంలో అమ్మకాలకు ఇందుపల్లి సంఘానికి ప్రస్తుతం అప్పగించినట్టు సునీల్ తెలిపారు. యూరియా అవ కతవకలపై ఆర్డీవో హేలాషారోన్ గురువారం తనిఖీబృందంతో కలసి పరిశీ లించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించారు. కాగా యూరియా యా అమ్మకాల అవకతవకలే కాకుండా గుర్తింపులేని కంపెనీల నుంచి లక్షల రూపా యలతో కొనుగోలు చేసిన లిక్విడ్ ఎరువులు, గుళికలు ఇతర మందులు కొనేవారులేక మూడు సంవత్స రాల నుండి సంఘం గోదాములో మూలుగుతూ సంఘానికి లక్షల రూపాయల నష్టం వాటిల్లేలా చేసిన దానిపై ఎవరు విచారణ జరుపుతారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

వరి పంటలో కలుపు యాజమాన్యం పై శిక్షణ

విశాలాంధ్ర-ఘంటసాల : ఆచార్య ఎన్.జి రంగా వ్యవ సాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల శాస్త్రవేత్తల బృందం మండల పరిధిలోని లంకపల్లి గ్రామంలో వరి పంటలో కలుపు యాజ మాన్యం పై కెవికె సమన్వయకర్త డాక్టర్ సుధారాణి ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించారు. సమన్వయకర్త మాట్లాడుతూ కలుపు యాజమాన్యమే సాధ్య పడుతుం దని పూర్తీ స్థాయి నిర్మూలన కష్టతరం అన్నారు. రసాయన మందులు రెండు ఆకులు దశలో నే వాడాలి. కలుపు మందులు మిశ్రమాలని వాడరాదని తద్వారా పర్యావరనాన్ని కాపాడుతూ అవశేషరహిత పంట ఉత్పత్తులను సాధించవచ్చునని పేర్కొన్నారు. డా.యం. వేంకట లక్ష్మీ (సస్య పోషణ విభాగం) వరిలో నారు మడి నుంచి ప్రధాన పొలంలో వచ్చే గడ్డి జాతి, తుంగ జాతి వెడల్పాకు తగ్గించుటకు కలుపు మందుల వినియోగం గురించి వివరించారు. క్షేత్ర స్థాయి సందర్శన చేపట్టి ప్రస్తుత వరిలో ఉన్న కలుపు యాజమాన్యం వివరిం చారు. అభ్యుదయ రైతులు, దైవిక అగ్రికల్చర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

బిక్కుబిక్కుమంటున్న ఏకమూరు గ్రామవాసులు

విశాలాంధ్ర- తోట్లవల్లూరు : వరుస దొంగతనాలు, ఇళ్లల్లోకి దూరి వృద్ధ దంపతులకు పై దాడి, తాగుబోతుల వీరంగం వంటివి మండలంలోని ఏకమూరు గ్రామవాసులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు. పమిడిముక్కల సర్కిల్ ఇన్స్పెక్టర్ పరిధిలో ఉన్న తోట్ల వల్లూరు పోలీస్ సీఐ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే, ఉయ్యూరు ఆనుకొని ఈ గ్రామం విస్తరించి ఉంటుంది. సీఐ కార్యాలయానికి వెనుక భాగంలో ఉన్న వృద్ధ దంపతుల ఇంట్లోకి చొరబడి దాడి జరిపి గాయపరిచిన సంఘటన వెలుగు చూసింది అలాగే గురువారం రాత్రి తాగుబోతులు వీరంగం సృష్టించి ఒకరిపై ఒకరు దాడి చేసుకుంటూ గాయపరచుకోవడం నడిరోడ్డుపై జరిగింది. గత నెలలో వరుస చోరీలు అది కూడా ఒకే ఇంట్లో మూడుసార్లు చోరీ జరగటం అప్పట్లో సంచలనమైంది. నివాసాల మధ్యలో వైన్‌షాప్ అనుమతి పొందటం ఏకమూరు గరికపాడు రోడ్లో సరైన వీధి దీపాలు లేకపోవడం తాగుబోతులకు అడ్డగా మారింది. పంట పొలాల్లో సైతం, తప్ప తాగి బాటిల్స్ పగలగొట్టి రైతులను గాయపరుస్తున్న సంఘటనలు నిత్యం జరుగుతున్నాయి. వీధి దీపాలు లేకపోవడంతో నిత్యం చిన్నపెద్ద ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇన్ని సంఘటన జరుగుతున్న పోలీస్ శాఖ కనీసం కానిస్టేబుల్ కూడా ఈ ప్రాంతంలో పహారా కోసం ఉంచకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా పోలీస్‌శాఖ స్పందించి ఈ ప్రాంతంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి వీధి దీపాలు ఏర్పాటు చేసి ఆదుకోవాల్సిందిగా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

డప్పు కళాకారుల భవిష్యత్తు ప్రశ్నార్థకం....!!

విశాలాంధ్ర మచిలీపట్నం టౌన్ : కృష్ణాజిల్లా పోలీస్ శాఖ ఈ ఏడాది గణేష్ నవరాత్రుల నిమజ్జనానికి డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఉండవని స్పష్టం చేసింది. డీజేలు మార్కెట్లోకి వచ్చిన తర్వాత సంప్రదాయ వాద్య కళాకారులైన డప్పు కళాకారులు క్రమంగా కనుమరుగవుతున్నారు. ఒకప్పుడు వీరు బృందాలుగా తమ కళను ప్రదర్శిస్తే అక్కడి నుండి ఒక్కరు కూడా కదలని స్థితి ఉండేది. డీజే లకు నిషేధం విధించిన నేపథ్యంలో మళ్లీ సంప్రదాయ కళాకారులకు అవకాశాలు వచ్చాయి. కళా నైపుణ్యం ప్రదర్శించి విన్యాసాలు చేసి ప్రజలకు చూపిస్తున్నారని ప్రజలు అంటున్నారు.

PUBLIC NOTICE

This is to inform the general public that the Last Will and Testament ("Will") of Mrs. Manchikanti Venkata Subbalakshmi, W/o Late Kopparapu Venkata Dattatreya Sarma, residing at H.No. 38-5-7, Montessori High School Road, Punnammathota, Vijayawada – 520010, who passed away on 24.07.2025, has been duly executed and attested in accordance with law. As per the said Will, executed and signed by the deceased on 04.04.2025, **registered as Document No. 165/2025 of Book III and CS No. 168/2025** in the office of the Joint Sub-Registrar, Patamata, Vijayawada, Andhra Pradesh, the deceased has bequeathed and given her entire share(1/3) in the immovable properties to Mr. Kopparapu Sairam, S/o Late Kopparapu Venkata Dattatreya Sarma (son of the deceased), residing at the same address mentioned above.

The original Will is presently in the custody of the Advocate and is being acted upon as per its terms. Any person(s) having any claim, objection, or interest in the estate/property covered under the said Will are hereby called upon to submit their claim, along with supporting proof/documents, to the undersigned within 15 (fifteen) daysfrom the date of publication of this notice. Failure to submit such claims/objections within the stipulated time shall be construed as there being no objections, and the execution of the Will shall proceed accordingly. This notice is issued in good faith and in compliance with legal requirements. SCHEDULE OF THE PROPERTY All that the residential House no.38-5-7, admeasuring 491.80 Sq yards or 411.20 Sq mtrs, consisted of Ground, First and Second Floor with RCC construction Situated at Old Municipal Ward No.24, and New Ward No.26A, Revenue ward no.10, NTS no.376Ru, old Assistant no.1644 Ru , New Assistant no.18912 Ru, Viyyanna Pantulu Veedhi, Montessori High School Road, Punnammathota, Vijayawada-500010, NTR District, under SRO Patamata, and bounded as follows:

East : Property Belongs toJonnalagadda Bharat Mohan
South : Montessori High School
West : Property Belongs to OgguRama Rao Garu
North : Viyyannna Panthulu Road

L Chandra Sekhar, Advocate
H.No.8-3-191/57, 53 A, #3rd Floor, Indus Pharma Building, Vengala Rao Nagar, Hyderabad, Telangana. Cell: 8886595595
e-mail :chandra.lakkapragada@gmail.com

రైతుల అనుమతి లేని భూసేకరణ...?

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : అభివృద్ధి పేరిట భూసేకరణ జరుగుతున్న, గ్రామీణ పేద రైతులు, వ్యవసాయ కూలీలు జీవనోపాధిని కోల్పోతున్నారని అవసరమైతే ప్రభుత్వ భూములు, సాగుకు పనికిరాని భూములు మాత్రమే వినియోగించాలి అని రైతుల అనుమతి లేకుండా భూసేకరణ చేయరాదు తప్పనిసరి పరిస్థితుల్లో తీసుంటే 2013 భూసేకరణ చట్టం ప్రకారం తీసుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ జోన్ కోఆర్డినేటర్ నేతి మహేశ్వరావు డిమాండ్ చేశారు. కందుకూరు ప్రాంత భూ సమస్యలు, రైతుల హక్కుల పరిరక్షణ, పారదర్శక పాలన కోసం పోరాడుతున్న ఆయన శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖను విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ ఏడిబి,వరల్డ్ బ్యాంకు వంటి అంతర్జాతీయ బ్యాంకుల నియమాలను గౌరవించాలన్నారు. పారదర్శక విధానాలు లేకపోతే పెట్టుబడిదారులు, ప్రజల నమ్మకం కోల్పోతారని హెచ్చరించారు. భూసేకరణలో గ్రామ సభ అనుమతి లేకుండా తీసుకునే నిర్ణయాలు ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంకు (ఏడిబి, వరల్డ్ బ్యాంకు ల్యాండ్ సేఫ్‌గార్డ్ పాలసీలకు విరుద్ధం అన్నారు. అస్సాంలో భూసేకరణ ఉల్లంఘనల కారణంగా ఏడిబి మద్దతు ఉపసంహరించిన ఘటనను ఉదాహరించారు. వివాదాస్పద పారిశ్రామిక వేత్తలకోసం చట్టాలను పక్కన పెట్టి భూములు కేటాయించడం రాష్ట్ర భవిష్యత్తుకు ప్రమాదకరం అని హెచ్చరించారు. భూసేకరణ చట్టాన్ని కఠినంగా పాటించకపోతే రాష్ట్రానికి పెట్టుబడులు తగ్గే అవకాశం ఉందన్నారు. 2020లో అమరా వతి చార్టెడ్ ఎకౌంటెంట్స్ ఫరం, ఆంధ్ర ప్రదేశ్ ప్రొఫెషనల్ ఫరం ప్రారంభించి మూడు రాజ ధానుల ప్రతిపాదనకు వ్యతిరేకంగా అమరావతి రాజధానిని కాపాడేందుకు న్యాయపోరాటాలు, ప్రజా చర్చలు నిర్వహించామని గుర్తు చేశారు భూమి కోల్పోయిన రైతు రైతు కూలీ ల ప్రతి కుటుంబానికి రూ. 50 లక్షల పరిహారం అవసరమని ప్రస్తుత వార్షిక భవిష్యత్తు విలువ పద్ధతిలో లెక్కించి సూచించారు. ఈ సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ విజయవాడ తూర్పు నియోజకవర్గ కన్వీనర్ పర్వతనేని హరికృష్ణ పాల్గొన్నారు.

కాంపాక్టర్ బిన్నుల్లో వ్యర్థాలను వాహనాల్లో తొలగించాలి

ప్రజా ఆరోగ్య సిబ్బందితో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ సమీక్ష

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : కాంపాక్టర్ బిన్నుల్లో 75శాతంతో నిండిన వెంటనే వాటిని వెహికల్స్‌తో తొలగించాలని నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే.అర్జునరావు ఆదేశించారు. నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ప్రధాన కార్యాలయం లోని మీటింగ్ హాల్‌లో ప్రజా ఆరోగ్య విభాగం అధికారులు, సిబ్బందితో సీఎంవోహెచ్ పారిశుధ్య నిర్వహణపై శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 శాతం డోర్ టూ డోర్ కలెక్షన్ జరగాలని, ప్రతిరోజు సైడ్ కాలువల్లో పూడికలు తీయాలని, కంపాక్టర్ బీన్స్ లో 75శాతం వ్యర్థాలు నిండిన వెంటనే వాటిని తొలగించే ఏర్పాట్లు చేయాలన్నారు. అక్టోబర్ రెండవ తేదీ నాటికి సింగిల్ యూస్‌ప్లాస్టిక్ నిషేధాన్ని అమలుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్లాస్టిక్‌వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2021 అమలు చేయాలన్నారు. ట్రేడ్ లైసెన్స్ లేనిదే వ్యాపారం నిర్వహించరాదని, ప్రతి ఒక్కరూ ట్రేడ్ లైసెన్స్ పొందేలా ఎప్పటికప్పుడు పరిశీలించి, లైసెన్సు తీసుకున్నవారు క్రమ తప్పకుండా రెన్యువల్స్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుధ్య కార్మికులు ప్రధాన రహదారులను పరిశుభ్ర పర్చే టప్పుడు వారి రక్షణకు రెడ్ కోట్స్, యూనిఫామ్, హ్యాండ్ గ్లౌజెస్ కచ్చితంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏఎంహెచ్‌వోలు డా. అన్నపూర్ణ, డా.బాబు శ్రీనివాసన్, డా.గోపాలకృష్ణనాయక్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా.సోమశేఖర్‌రెడ్డి, బయాలజిస్ట్ కేశవరావు, శానిటరీ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

సాంబశివరావుకు సేవలు స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): వరదల వంటి ప్రకృతి వైపరీ త్యాలతో సహా అనేక సామాజిక సమస్యలు ఏర్పడిన సందర్భాల్లో ఉత్తమ నిబద్ధతతో పనిచేసి, జిల్లా కలెక్టర్ నుంచి విశిష్ట సేవా పుర స్కారం అందుకున్న సాంబశివరావు సేవలు స్ఫూర్తిదాయకం అని పలువురు వక్తలు కొనియాడారు. కెబిఎన్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్.సాంబశివరావు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ నుంచి విశిష్ట సేవా పురస్కారం అందుకున్న సందర్భంగా శుక్రవారం కళాశాలలో అభినందన సత్కారం నిర్వహించారు. హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ దసరా ఉత్సవాలు, భవానీ దీక్షల విరమణ, ట్రాఫిక్ నియంత్రణ, అవయవదానం వంటి అనేక సేవా కార్యక్రమాలను సాంబశివరావు తన విద్యార్థి బృందంతో నిర్వహించారన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ చేపట్టిన ప్రతి సేవా కార్యక్రమాన్ని మొక్కుబడిగా కాకుండా అత్యంత అంకితభావంతో చేయడం సాంబశివరావు ప్రత్యేకత అన్నారు. కార్యదర్శి డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడుతూ సేవాకార్యక్రమాల నిర్వహణతో పాటు విద్యార్థులను సామాజిక సమస్యలపై పోరాడేలా స్ఫూర్తి దాయక ప్రసంగాలు చేయడంలోనూ సాంబశివరావు ప్రతిభావంతుడ న్నారు. ఇటీవల రిపబ్లిక్ పెరేడ్‌లో పాల్గొన్న కళాశాల విద్యార్థులను కూడా ఈ సందర్భంగా అభినందించి, సత్కరించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ జిల్లా వైసీపీఅధికార ప్రతినిధిగా కామరాజ్ హరీష్ కుమార్ ఆచారి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధిగా నియమితులైన 50వ డివిజన్‌కు చెందిన కామరాజ్ హరీష్ కుమార్ ఆచారి శుక్రవారం స్థానిక బ్రాహ్మణ వీధిలోని విజయవాడ పశ్చిమ వైసీపీ కార్యాలయం నందు మాజీ మంత్రి, పశ్చిమ వైసీపీ ఇన్‌ఛార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావుని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు కామరాజ్ హరీష్ కుమార్ ఆచారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే విధంగా పని చేయాలనీ హరీష్‌కి సూచించారు. ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తేవాలన్నారు. వైసీపీ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలనీ తెలిపారు. ఈ సందర్భంగా కామరాజ్ హరీష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వైసిపి అధికార ప్రతినిధిగా నియమించినందుకు జగన్ మోహన్ రెడ్డికి,వెలంపల్లి శ్రీనివాసరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ నియమ నిభందనలు ప్రకారం ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి కూటమి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ కడతానని తెలిపారు. పార్టీ అభివృద్ధి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఈ రోజు కార్యక్రమంలో వెన్నం రజిని, గోదావరి బాబు, సోమిశెట్టి వెంకటేష్, గురుమహంత్ మహేష్ బత్తుల పాండు, గోలగాని శ్రీను, బోయి అప్పలరెడ్డి, దుద్దుకూరి శివ, రామకృష్ణ, హర్ష, బబ్లు యాదవ్, శ్రీనివాసన్, సత్తిరాజు, అనిల్, పిళ్ళా నవీన్, దుక్కు హరి తదితరులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ ద్వార 16వేల పోస్టుల భర్తీ



విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక 2025 లో మెగా డీఎస్సీ ద్వారా కూటమి ప్రభుత్వం నారా లోకేష్ 16,347 పోస్టులు భర్తీ చేయడం జరిగిందని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ సత్యసాయి అన్నారు. శుక్రవారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలో టిఎన్ఎస్ఎఫ్ కృష్ణ జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ సత్యసాయి మాట్లాడుతూ నారా లోకేష్ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నరన్నారు. రాష్ట్ర చరిత్రలో డియస్సి ద్వార 1,80,000 పోస్టులు భర్తీ చేసి చరిత్ర సృష్టించారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 3619 మంది కాంటాక్ట్ లెక్చరర్ పోస్టులు పునరుద్ధరణ చేశారన్నారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఫోటోలకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సయ్యద్ జబీన్, గూడూరు సురేంద్ర, సూరగాని సూరిబాబు, ప్రసాద్, మట్టా వంశీ, నారగని వంశీ, పాపారావు, ఇషాక్, క్రాంతి, నిలీష్, బాలాజీ, యువత పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజానికి కృషి

- కలెక్టర్ డా.జి. లక్ష్మీశ.

విశాలాంధ్ర-విజయవాడ: హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల ప్రజలలో పూర్తి అవగాహన కల్పించి వ్యాధిని నివారించడంతో పాటు వ్యాధిగ్రస్తుల పై ప్రత్యేక దృష్టి పెట్టి సంపూర్ణ ఆరోగ్యవంతులను చేయడం ద్వారా ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణంతో స్వచ్ఛంద సంస్థల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో శుక్రవారం వైద్యఆరోగ్య శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఎయిడ్స్ వ్యాధి నివారణపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి కలెక్టర్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దశల వారిగా చేపట్టిన విస్తృతకార్యక్రమాల ద్వారా ఎయిడ్స్ మహమ్మారి పట్ల ప్రజలలో భయం పోగొట్టి మనోధైర్యం కల్పించడం ద్వారా వ్యాధిగ్రస్తుల కేసుల సంఖ్యను తగ్గించడం జరిగిందన్నారు. 2024-2025 సంవత్సరంలో 1,300 హెచ్ఐవి పాజిటివ్ కేసులను గుర్తించడం జరిగిందని, వీరిలో 1,291 మందికి వైద్య సహాయం అందించడంతో పాటు 1,924 మందికి పెన్షన్లు, పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. అనంతరం ఎయిడ్స్ వ్యాధి పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నివారణ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలు, బుక్‌లెట్లను జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ విడుదల చేశారు. కార్యక్రమంలో డియం అండ్ హెచ్‌వో యం. సుహాసిని, అడిషనల్ డిఎం అండ్ హెచ్‌వో జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ అధికారి డా.బి. బాను నాయిక్, జెడ్‌పి సీఈవో కె. కన్నమనాయుడు, ఐసీడీఎస్ పీడీ షేక్ రుక్సానా సుల్తానా బేగం, డిఆర్‌డిఏ పీడీ ఏఎన్‌వి నాంచారరావు, వివిధ స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.

ఎన్నికలను సజావుగా నిష్పక్షపాతంగా రాజ్యాంగబద్ధంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీ నగర్): భారత దేశం అంటే ప్రజాస్వామిక దేశంగా ప్రపంచ దేశాల్లో ఎంతో గుర్తింపు పొందినదని అయితే కొన్ని సం.ల నుండి కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరు వలన ప్రజల్లో అనేక అనుమానాలు కలుగుతున్నాయని స్వతంత్ర థర్డ్ ఫ్రంట్ అధ్యక్షులు దేవరపల్లి మహేష్ ఆరోపించారు. శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ఎన్నికలను సజావుగా నిష్పక్షపాతంగా జరపాలని డిమాండ్ చేశారు.ఎన్నికల నిబంధనలను అనుసరించి 12-విజయవాడ పార్లమెంటు నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థిగా తాను పోటీ చేశానని, ఎన్నికల నియమావళి ప్రకారం బ్యాలెట్ క్రమసంఖ్య 16 నెంబర్ లో డైమండ్ గుర్తుని ఎన్నికల రిటర్నింగ్ అధికారి తనకు కేటాయించారన్నారు. కానీ యువజన శ్రామిక రైతుకాంగ్రెస్ పార్టీ తనకు కేటాయించబడిన సీరియల్ నెంబర్ 16లో నోటా పేరుని ఉద్దేశపూర్వకముతో కుట్రపూరి తంగా తప్పుగా ప్రచురించి, ఇంటింటికీ పంచుతున్న కరపత్రాలలోనూ, రోడ్లపైన ఆటోలతో ప్రచారం చేస్తున్న బ్యానర్లలోనూ,సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం చేసి తన అభ్యర్థిత్వానికి తీవ్రమైన నష్టం చేశారు.ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నా అభ్యర్థిత్వానికి వ్యతిరేకంగా ప్రచారం జరుగుతుందని చట్టపరమైన చర్యలను తీసుకుని న్యాయం చేయమని పోలింగ్ తేదీ కన్నా ముందుగానే అనగా 10-05-2024న లిఖిత పూర్వకంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసినప్పటికీ న్యాయం జరగలేదన్నారు. ప్రభుత్వ అధికారులకి తెలియజేసినా ఈరోజుకి ఎలాంటి చట్టబద్ధమైన చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ నియంత్రణకు లోబడి ఎన్నికల అధికారులు పని చేయడమే అవుతుందని. నా అభ్యర్థిత్వానికి జరిగిన అన్యాయానికి న్యాయం చేసేందుకు రాజ్యాంగంలో ఎలాంటి చట్టాలు లేవా అని ప్రశ్నించారు. ఎన్నికల సంఘంకు బహిరంగ లేఖను విడుదల చేశారు.

పల్లె ప్రగతితోనే వికసిత్ భారత్..

- పీఏఐ 2.0తో పంచాయతీల అభివృద్ధిపై నిరంతర పర్యవేక్షణ
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: గ్రామాల సుస్థిర అభివృద్ధితోనే దేశ ప్రగతి సాధ్యమని బలంగా నమ్మిన మహాత్ముని ఆశయాల సాధనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమంతో పాటు ఎన్నో అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని, వీటి ఆసరాతో వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాధనకు సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. పంచాయితీ అభివృద్ధి సూచిక పల్లె ప్రగతితోనే వికసిత్ భారత్ పంచాయతీ అభివృద్ధి సూచిక 2.0పై శుక్రవారం ఎంజీ రోడ్డులోని పంచాయతీరాజ్ శాఖ సమావేశ మందిరంలో కార్యశాల జరిగింది. జెడ్‌పీటీసీలు, ఎంపీడీవోలు తదితరులు హాజరైన ఈ వర్క్‌షాప్‌నకు కలెక్టర్ లక్ష్మీశ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహాత్మాగాంధీ, డా బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలతో పాటు ఆధునిక తెలుగు భాష వైతాళికుల్లో ఒకరైన గిడుగు వేంకట రామమూర్తి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఐరాస సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్‌డీజీ) సాధనలో భాగంగా గ్రామ పంచాయతీల సంస్థాగత సామర్థ్యాలను పెంచేందుకు, ప్రగతిని నిరంతరం పర్యవేక్షించేందుకు కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ పీఏఐ 1.0ను రూపొందించిందని, ఇప్పుడు దీన్ని ఆధునీకీకరించి పీఏఐ 2.0గా మార్చడం జరిగిందన్నారు. పరిశుభ్రత, స్వయం సమృద్ధి, మౌలిక సదుపాయాలు., సామాజిక న్యాయం-సామాజిక భద్రత కలిగిన, సుపరిపాలన, మహిళా స్నేహపూర్వక గ్రామ పంచాయితీ అనే తొమ్మిది ఇతివృత్తాల్లో 147 సూచికలు ఉన్నట్లు వివరించారు. ఈ వర్క్‌షాప్‌లో జెడ్పీ సీఈవో కె.కన్నమ నాయుడు, డీపీవో పి.లావణ్యకుమారి, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, విజయవాడ డీఎల్‌డీవో ఎస్.నిర్మల జ్యోతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో పౌర రక్షణ బృందాలు మాక్ డ్రిల్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్): విజయవాడ రైల్వే స్టేషన్‌లో దక్షిణ మధ్య రైల్వే (ఎస్సీఆర్) పౌర రక్షణ విభాగం-బనారస్ లోకో వర్క్స్ (బిఎల్‌డబ్ల్యూ) నుండి పౌర రక్షణ బృందం సంయుక్తంగా శుక్రవారం ఉమ్మడి మాక్ డ్రిల్‌ను నిర్వహించారు.ప్రధానంగా రైల్వే సిబ్బంది,విపత్తు ప్రతిస్పందన బృందాల మధ్య అత్యవసర సంసిద్ధత, సమన్వయాన్ని పెంపొందించడం దీని ముఖ్య లక్ష్యం. రైల్వే హబ్‌లో అగ్నిప్రమాదం, తరలింపు, ప్రథమ చికిత్స విధా నాలు వంటి సంక్షోభ పరిస్థితులను నిర్వహించడంలో వివిధ విభాగాల సంసిద్ధత, ప్రతిస్పందన సమయాన్ని పరీక్షించడానికి ఈ మాక్ డ్రిల్ అత్యవసర పరిస్థితికి అద్దంపడుతుంది. అగ్నిమాపక యంత్రాల వాడకం, ప్రమా దాలను తగ్గించడానికి తక్షణ పొగ నిర్వహణ వంటి ముఖ్య మైన అగ్ని భద్రతా పద్ధతులను ప్రదర్శించారు. రైల్వే సిబ్బం దికి సురక్షితమైన తరలింపు పద్ధతుల్లో శిక్షణ ఇచ్చారు. ముఖ్యంగా ప్రయాణీకులు,వృద్ధులు, మహిళలు, పిల్లలు, వికలాంగులు ప్రమాదం జరిగితే సురక్షితంగా రక్షించటానికి ఏ విధంగా చేయాలనే దానిపై డ్రిల్ నిర్వహించారు.సంక్షోభంలో కమ్యూనికేషన్ యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. మాక్ డ్రిల్‌లో భాగంగా, మొదటగా సిపిఆర్ (కార్డియో పల్మనరీ రిససిటేషన్), రక్తస్రావం నియంత్రణ,అపస్మారక స్థితిలో ఉన్న ప్రయాణీకులను సురక్షితంగా నిర్వహించడం వంటి ప్రాథమిక లైఫ్ సపోర్ట్ నైపుణ్యాలను ప్రదర్శించారు. ప్రొఫెషనల్ వైద్య బృందాలు రాకముందే ముందస్తు వైద్య జోక్యం యొక్క ప్రాముఖ్యతను చేసి చూపారు.క్లిష్టమైన పరిస్థితుల్లో తక్షణ చర్య ప్రాణాలను ఎలా కాపాడుతుందో వివరించారు. ఈ ఉమ్మడి కసరత్తు భారత రైల్వేలు తన నెట్‌వర్క్ అంతటా భద్రత, రక్షణ ప్రభావవంతమైన విపత్తు ప్రతిస్పందన విధానాలను నిర్ధారించడంపై దాని నిబద్ధతను బలోపేతం చేస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మాస్టర్ సాంబశివరావు, దక్షిణ మధ్య రైల్వే సీనియర్ సివిల్ డిఫెన్స్ ఇన్‌స్పెక్టర్ (సీనియర్ సిడిఐ) టి. సుధీర్ బాబు, సీనియర్ సిడిఐ సంపూర్ణానంద మిశ్రా, బనారస్ లోకో వర్క్స్ జనరల్ మేనేజర్ ప్రోటోకాల్ ఆఫీసర్ మార్కండేయ మిశ్రా పాల్గొన్నారు.

పరిహారాన్ని అంచనా వేయాలి

విశాలాంధ్ర-గంపలగూడెం : గంపల గూడెం మండలం పెనుగొలను గ్రామ శివారు ఊటుకూరు రోడ్డు లో గత 3 రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు నీట మునిగి పాడైపోయిన పత్తి, మిరప పంటల పొలాలను పరిశీలించిన తిరువూరు శాసన సభ్యులు కొలికపూడి. శ్రీనివాస రావు మండల రెవెన్యూ అధికారి రాజకుమారి, సంబ ంధిత శాఖల అధికారులతో కలిసి పొలాలను పరిశీలి ంచి నష్టపరిహారాన్ని వెంటనే అంచనా వెయాలని శాసన సభ్యులు కొలగపూడి శ్రీనివా సరావు అధికారులను ఆదేశి ంచారు. స్థానిక మండల నాయకులతో కలిసి పొలాలను పరిశీలిస్తూ పంట నష్ట పోయిన రైతులతో మాట్లా డుతూ ప్రభుత్వం రైతులను ఆదుకొనేలా చూస్తామ న్నారు. ఎక్కడైతే వాగులు, కాలు వలు, చెరువుల కట్టలు తెగి పొలాలలోకి నీరు చేరుతుందో అక్కడ తక్షణ సహాయక చర్యలు అందేలా చూడాలని పొలాల్లో నిల్వ ఉన్న నీరు యుద్ధ ప్రాతిపదికన బయటకు వెళ్లేలా చూడాలని అధికారులను శాసనసభ్యులు ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో విజవాడ పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు చెరుకూరు. రాజేశ్వర రావు, తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఎం. రామకృష్ణ , పలువురు తెలుగుదేశం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

విశాలాంధ్ర-పెదపారుపూడి: మండలంలో గణేష్ నిమజ్జనాలు ప్రశాంతంగా సజావుగా సాగాలని మండల స్థాయి అధికారులు ఎంపీడీవో జె. విమాదేవి, తహశీల్దార్ బి. శ్రీను నాయక్, ఎస్సై ప్రవీణ్ కుమార్‌రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో వంగ శ్రీనివాస్‌లు స్థానిక ఎంపీ డీవో కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం అన్నారు. మండలంలో 42 వినాయక ఉత్సవ పందిళ్లు ఉన్నా యని రోజు వారీగా సెప్టెంబర్ 6వతేదీ వరకు నిమజ్జనం ఎదుటి వారికి ఇబ్బంది కలగకుండా పలు జాగ్రత్తలు పహిస్తూ జరుపుకోవాలని సూచించారు. ఆర్ ఐ సనక శ్రీనివాసరావు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, విద్యుత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలి

లంకిశెట్టి బాలాజీ డిమాండ్

విశాలాంధ్ర-మచిలీపట్నంటౌన్ : కృష్ణాజిల్లా ముఖ్య కేంద్రమైన మచిలీపట్నం అర్బన్ మరియు రూరల్ ప్రాంతాల్లో ప్రతి ఇంటిలోను వైరల్ జ్వరాలతో, దగ్గు, జలుబులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వారి ఆరోగ్య పరిరక్షణ కోసం మచిలీపట్నం కార్పొరేషన్‌కు ప్రత్యేక నిదులు కేటాయించాలని జిల్లా కలెక్టర్‌కు మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా మచిలీపట్నం కార్పొరేషన్ కు హెల్త్ ఆఫీసర్ ను నియమించకపోవడం దురదృష్టకరమని, గతంలో వలె వీధులలో బ్లీచింగ్, డ్రైనేజీల్లో దోమల నివారణ కోసం ఆయిల్ బాల్స్, వాటర్ ట్యాంకుల్లో నీటి పరిశుద్ధత కోసం చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని బాలాజీ అన్నారు. మచిలీపట్నంలో పారిశుద్ధ్యం సమస్య వల్ల అనారో గ్యాలు, రోగుల సంఖ్య పెరగడం జరుగుతుందని, ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రులు రోగులతో నిండిపోతున్నాయన్నారు. ప్రజలను అప్రమత్తం చేసే విధంగా కరపత్రాలు ముద్రించి పంపిణీ చేయాలని బాలాజీ సూచించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.

తెలుగు భాష ఆరాధ్యుడు గిడుగు రామమూర్తి

విశాలాంధ్ర-బంటుమిల్లి : తెలుగు వాడుకభాషా ఉద్యమ పితామహుడుగిడుగు వెంకట రామమూర్తి పంతులు పుట్టిన రోజునే తెలుగుభాషకి పుట్టిన రోజుగా జరుపుకోవడం ఆనందదాయకమని కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ అన్నారు. .స్థానిక కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ ఆవరణంలో తెలుగు వాడుక భాషా ఉద్యమ పితా మహుడు గిడుగు వెంకటరామమూర్తి పంతులు జయంతి వేడుకలను శుక్రవారం కొమ్మారెడ్డి కిషోర్ గిడుగు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. తెలుగుకవులు, కవయిత్రుల వేషధా రణతో సుమారు 20 మంది విద్యార్థిని, విద్యార్థినులు అందరిని అలరించారు. యుకేజీ నుండి 2 వ తరగతి వరకు గల సుమారు 40 మంది చిన్నారులు తెలుగు సం స్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా సాంప్ర దాయ వస్త్రాలు ధరించి అందరిని ఆకట్టుకున్నారు.వీరందరికి పాఠశాల డైరె క్టర్ కొమ్మారెడ్డి కిషోర్ బహుమతులను అందించారు. విద్యార్థిని, విద్యార్థులకు సూక్తులు, సామెతలు, పొడుపు కథలు, శతక పద్యాలు, వ్యాసరచన, తెలుగు సంవత్సరాలు, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన 150 మందికి డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ బహు మతులను అందించారు. వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరిణి, ఎన్.శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లాలో 129 పోలింగ్ కేంద్రాలు

- జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీనరసింహం

విశాలాంధ్ర-విజయవాడ: జిల్లాలో ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు కొత్తగా 129 పోలింగ్ కేంద్రాలు రూపొందించి నట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీ నరసింహం తెలిపారు. స్థానిక కలెక్టరేట్ ఎవీఎస్ రెడ్డి సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా రెవెన్యూ అధికారి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 1200 ఓటర్లకు మించి ఉన్న పోలింగ్ కేంద్రాన్ని హేతు బద్దీకరించి కొత్త పోలింగ్ కేంద్రం ఏర్పాటు, సమీప పోలింగ్ కేంద్రంలో విలీనం చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశించి ందన్నారు. ప్రస్తుతం జిల్లాలో 1792 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటిలో 295 పోలింగ్ కేంద్రాలలో 1200 మంది ఓటర్లు మించి ఉన్నారన్నారు. అదనంగా ఉన్న ఓటర్లను సమీప పోలింగ్ కేంద్రంలో విలీనం చేసి కొత్తగా మరో 129 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సంబంధిత ప్రతిపాదనలను రూపొందించామన్నారు. వీటితో ప్రస్తుతం ఏర్పాటు చేసిన 129 పోలింగ్ కేంద్రాలతో కలిపి జిల్లాలో మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 1921 కి చేరిందన్నారు. జాబితాను అన్ని రాజకీయ పార్టీలకు అందజేశామన్నారు. పోలింగ్ కేంద్రం వారీగా బూతు స్థాయి ఏజెంట్లను తప్పనిసరిగా నియమించుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. పార్టీలకు అందజేసే ఓటర్ల జాబితాలో సెర్చ్ ఆప్షన్ సౌకర్యం కల్పించాలని, మరణించిన ఓటర్లను (డెత్ డేటా) ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఇందుకు రిజిస్ట్రార్ ఆఫ్ డెత్ రికార్డ్స్‌నుండి డేటాను పొంది అప్‌డేట్ చేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో ఏడుపాటి రామయ్య (టీడీపీ), తరుణ్ కాకాని (బీజేపీ), కె. పరమేశ్వరరావు (ఎపిపి), వై.అంజనేయరెడ్డి (వైఎస్ఆర్‌సిపి), జె. శ్రీనివాస్ (జనసేన), కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ డిటి ఎ.ఎస్.ఆర్. గోపాలరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

తెలుగు భాషను పరిరక్షించుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ: మన మాతృ భాషా తెలుగును కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ళ నారాయణరావు అన్నారు. జాతీయ తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా శుక్రవారం తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద తెలుగు తల్లికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాడుక భాష ఉద్యమ పితామహులు గిడుగు రామ్మూర్తి పంతులు జీవిత చరిత్రలో ముఖ్య అంశాలను ఆయన వివరించారు. ఊరూరా జన విజ్ఞానం రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్ర, తెలంగాణ, రాష్ట్రాల్లోని ప్రవాసాంధ్రులు అదే విధంగా విదేశాల్లోని తెలుగు ప్రజలందరికీ తెలుగు భాషను నేడు పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యతలో భాగంగా తెలుగు భాషకు పట్టాభిషేకం అన్నారు. ప్రభుత్వాలు తీసుకోవలసినటువంటి చర్యలతో పాటు తెలుగు భాష పరిరక్షణకు ప్రజలు కూడా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.తెలుగు కళావాహిని అధ్యక్షులు చింతకాయల చిట్టిబాబు సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో శ్రీ కళాభారతి అధ్యక్షుడు సింగంశెట్టి చంద్రశేఖర్, ఎక్స్‌రే అధ్యక్షుడు ఆంజనేయరాజు, బి దేవిడ్ రాజు, రామ తీర్థ జి, రంగరాజు, రాజ్యలక్ష్మి , సునీత విజయలక్ష్మి, ఎన్ నరహరి ,ఎస్కే సుభాని కె వి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో బిజినెస్ తనిఖీలు

విశాలాంధ్ర-ఉయ్యూరు: విజిలెన్స్ డీఎస్పీ బంగారు రాజు బృందం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎరువుల దుకాణాలను తనిఖీలు చేశారు. పలు దుకాణాలు తనిఖీలు చేసి, స్టాక్ రిజిస్టర్లు పరిశీలించిన డీఎస్పీ లైసెన్స్ లేకుండా గోడౌన్ నిర్వహించి స్టాక్ నిర్వహిస్తే, తప్పక చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అధికారులు తెలిపారు.లైసెన్స్ లేకుండా నడిపే వ్యాపారాలపై సంబంధిత సమాచారం పోలీస్, రెవిన్యూ, విజిలెన్స్ అధికారులకు సమాచారం ఇవ్వవచ్చని, ఇచ్చిన వారి రహస్యాలు గోప్యంగా ఉంచుతామని డీఎస్పీ తెలిపారు.

ఆధార్ కార్డు ఆధారంగా ఎరువులు ఇవ్వాలి : సీపీఐ

విశాలాంధ్ర-తిరువూరు: ప్రస్తుత సంవత్సరం వ్యవసాయ తరుణం పూర్తిగా వచ్చి ఉన్నందున, వ్యవసాయ పనులు ముమ్మరంగా ప్రారంభమైనవి. ఇట్టి స్థితిలో రైతులకు అవసరమైన యూరియా డీఏపీ వగైరా ఎరువుల అంది ంచడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. యూరియా డీఏపీ వగైరా కావలసినవారు వారి యొక్క ఆధార్ కార్డులను, అలాగే భూమి తాలూకు పట్టాదార్ పాస్ బుక్కులను దాఖలు చేయవలసిందిగా షాపు యజ మానులు తెలియజేయుచున్నారు. అయితే ఎక్కువ రైతులు వారికి చెందిన పాస్ పుస్తకాలను బ్యాంకులలో తనకా ఉంచి వ్యవసాయ రుణాలు పొంది ఉన్నారు. మరి కొంతమంది రైతులకు భూములు ఆన్లైన్ కూడా అయ్యి ఉండలేదు. కొంతమంది ఇతర ప్రాంతంలో రైతులు ఉండగా స్థానికంగా ఉన్న ఇక్కడ వ్యవసాయం చేస్తున్న రైతులకు ఇబ్బందిగా మారి ఉంది. ఇట్టి స్థితిలో రైతులు పాసుబుక్కులు దాఖలు చేయుటకు వీలుపడుట లేదు. కావున రైతుల ఆధార్ కార్డులు మాత్రమే పరిగణ లోకి తీసుకొని వారికి కావాల్సిన యూరియా డిఎపి ఇప్పించగలరని భారత్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు శుక్రవారం తిరువూరు వ్యవసాయ సహాయ సంచాలకు లకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ తిరువూరు నాయకత్వ నాయకులు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు చిలుకూరి వెంకటేశ్వరరావు, తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్కె నాగుల్ మీరా, సీపీఐ తిరువూరు పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, సిపిఐ నాయ కులు ఎస్కే సుభాని, బానాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషా దినోత్సవం

గిడుగు రామ్మూర్తి పంతులుకు కలెక్టర్ నివాళులు

విశాలాంధ్ర-బ్యూరో మచిలీపట్నం : కలెక్టరేట్‌లో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ కలెక్టరేట్ కాంపౌండ్‌లోని తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించిన అనంతరం పిజిఆర్ఎస్ మందిరం నందు గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ మాట్లాడుతూ పండితులకు మాత్రమే పరిమితమైన తెలుగుభాషను సరళీకృతం చేసిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి పంతులు అని ప్రశంసించారు. ప్రతి తెలుగు వాడికి తెలుగు భాషను అందుబాటులోకి తెచ్చిన పితామహులు అని, తెలుగు భాష అభివృద్ధి చెందడానికి ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. కృష్ణాజిల్లాలో గత సంవత్సరం తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా పాలనలో కూడా తెలుగు భాషను వాడాలని నిర్ణయం తీసు కోవడం జరిగిందని, జిల్లా యంత్రాంగంలో తెలుగు అమలులో నిదానంగా పురోగతి మొదలైందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే చాలా ప్రభుత్వ శాఖలు నోటు దస్త్రాలు అన్నీ తెలుగులోనే సమర్పిస్తున్నాయన్నారు. రానున్న రోజుల్లో అన్ని ప్రభుత్వ శాఖలు మరింత ఎక్కువగా పాలనలో తెలుగు అమలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. డీఆర్ఓ కె. చంద్రశేఖర రావు, కలెక్టరేట్ ఏఓ రాధిక పలువురు కలెక్టరేట్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

విజయవాడ చేరుకున్న మోటార్ సైకిల్ యాత్ర

- జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్ జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: దక్షిణాసియా అంతటా సాంస్కృతిక, వారసత్వ పర్యాటకాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో ఐక్యతా మార్గంలో సాగుతున్న ట్రై సర్వీసెస్ లార్డ్ బుద్ధా సర్క్యూట్ మోటారు సైకిల్ యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శుక్రవారం విజయవాడలోని డా. బీఆర్ అంబేడ్కర్ స్మృతివనం వద్ద కలెక్టర్ లార్డ్ బుద్ధా సర్క్యూట్ మోటారు సైకిల్ యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. బుద్ధుని బోధనల ఆధ్యాత్మికత, చారిత్రక, సాంస్కృతిక, ఐక్యతా వారసత్వ పరిమళాల విస్తృత వ్యాప్తికి సద్భావన, సహకారం పెంపొందించేందుకు నేపాల్, భారత్, శ్రీలంకలోని ముఖ్యమైన బౌద్ధ ప్రదేశాలను కవర్ చేసే లక్ష్యంతో ఈ యాత్ర విజయవంతంగా ముందుకు సాగుతోంది. దేశ త్రివిధ దళాల అధికారులు, యువ ప్రతినిధులు పాల్గొంటున్న ఈ యాత్ర శుక్రవారం విజయవాడకు చేరుకోగా కలెక్టర్ లక్ష్మీశఅధికారులతో కలిసి స్వాగతం పలికి, అభినందనలు తెలియజేసిన అనంతరం జెండా ఊపి యాత్రను తిరిగి ప్రారంభించారు. కార్యక్రమంలో కన్వీనర్ రాహుల్ లక్ష్మణ్ పాటిల్, జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, సాంస్కృతిక శాఖ అధికారి సుమన్, ఘంటసాల ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల నాట్యాచార్యుడు అజయ్ కుమార్, గాత్ర అధ్యాపకురాలు త్రివేణి, భరతనాట్యం అధ్యాపకురాలు భాగవతుల సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సత్య హరిశ్చంద్ర పౌరాణిక నాటకం

విశాలాంధ్ర-చల్లపల్లి : గణపతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక ప్రధాన సెంటర్లోని శ్రీలక్ష్మీగణపతి స్వామి దేవాలయం వద్ద గురు వారం రాత్రి ప్రదర్శించిన సత్య హరిశ్చంద్ర పౌరాణిక నాటక ప్రదర్శన ఆద్యం తం ప్రేక్షకుల మన్ననలు అందు కుంది. చల్లపల్లి ఎన్టీఆర్ కళాపరి షత్ వారి సమర్ప ణలో నాటక ప్రదర్శన జరిగింది. హరిశ్చంద్రుడిగా ప్రముఖ రంగ స్థల కళాకారులు బోలెం రామారావు, దిరిశం శ్రీని వాస్, అప్పల స్వామి, చంద్రమతిగా లీలారాణి, విశ్వామిత్రుడు, కాలకౌశికుడు, వీరబాహునిగా వేపూరి వెంకట్రావ్, నక్షత్రకుడుగా విన్నకోట మధు సూధనరావు, పోలి నాయుడు, లోహితాసుడు బి.రాకేష్లు నటిం చారు. మేడా కృష్ణ బృందం ఆర్కెస్ట్రా సహకారం అందచేశారు. నాటక ప్రదర్శనకు ప్రేక్షకుల నుండీ విశేష స్పందన లభించింది. నాట కం ప్రారంభం నుంచీ ముగిసే వరకూ ప్రేక్షకు లను మంత్ర ముగ్ధులను చేసేలా కళాకా రులు అద్భుతంగా వారి వారి పాత్రల్లో లీనమయ్యారు. కళాకా రులను నిర్వాహకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

అమ్మ భాషలో కమ్మదనం

గిడుగు రామ్మూర్తికి నివాళ్ళుర్పించిన కలెక్టర్ లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: తెలుగు భాషను ఆధునిక పద్ధతిలో ఆలోచించి, తెలుగు భాష ఔనత్యాన్ని చాటి చెప్పండంలో తొలి భాషా విజ్ఞాని గిడుగు రామ్మూర్తి పంతులు అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు.గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినాన్ని పురస్కరించుకుని శు క్రవారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు భాష ఔనత్యాన్ని భావితరాలకు చాటి చెప్పాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దేశ భాషలో గొప్పదైన కమ్మనిదైన తెలుగు భాషకు మించిన భాష మరొకటి లేదని అందుకే దేశభాషలందు తెలుగులెస్స అని అలనాటి చక్రవర్తి శ్రీ కృష్ణ దేవరాయలు అన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. నివాళులర్పించినవారిలో డిఎం అండ్ హెచ్‌వో ఎం సుహాసిని, ఐసీడీఎస్ పీడీ షేక్ రుక్సానా సుల్తానా బేగం, డిఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, కలెక్టరేట్ సిబ్బంది ఉన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: శరీర దారుఢ్యానికి మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని గుంటూరు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతి కుమార్ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా స్థానిక చుట్టుగుంటలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో భారత హాకీ దిగ్గజం ధ్యాన్ చంద్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ వరుసగా మూడు ఒలింపిక్స్‌లలో హాకీ క్రీడలో బంగారు పతకాలను దేశానికి తీసుకువచ్చిన ఘనత ధ్యాన్‌చంద్‌కు దక్కుతుందని కొనియాడారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా ఆగస్టు 29 న జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకోవడం జరుగుతందన్నారు. అసోసియేషన్ జిల్లా సెక్రటరీ దుర్గ మోహన్, సీనియర్ ప్లేయర్స్ కొల్లూరు హనుమంతరావు, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి హరికృష్ణ వర్ధంతి

విశాలాంధ్ర-మంగళగిరి : ఎన్టీఆర్ తనయుడు, మాజీ మంత్రి నందమూరి హరికృష్ణ వర్ధంతిని శుక్రవారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు హరికృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులుగా, రాజ్యసభ సభ్యులుగా ప్రజలకు, పార్టీకి నందమూరి హరికృష్ణ అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. తెలుగువాడి కీర్తిని చాటి చెప్పడంలో చైతన్యరథ సారథిగా నిలిచారన్నారు. సినీనటుడిగా, రాజకీయ నాయకుడిగా తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా హరికృష్ణ నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో పళ్ళబోతుల శ్రీనివాసరావు, తోట పార్థసారథి, మున్నంగి శివశేషగిరి రావు, షేక్ రియాజ్, మల్లవరపు వెంకట్, గాదె పిచ్చిరెడ్డి, గుత్తికొండ ధనుంజయరావు, అబ్దుల్ మజీద్, కొడమల సైమన్, భైరబోయిన శ్రీనివాసరావు, మాజేటి గోపాలకృష్ణ శ్రేష్టి, ఎండీ ఇబ్రహీం, మన్యం రమేష్, జంజనం సుబ్బారావు, వాకా మాధవరావు, పేరం ఏడుకొండలు, షేక్ సుభాని, షేక్ హుస్సేన్, వింజమూరి చంద్రశేఖర్, జొన్నాదుల బాలకృష్ణ, ఆలేటి బాలకృష్ణ, యలమంచిలి పద్మజ, వెలగపాటి విలియం, గోసాల రాఘవ, యుద్ధం అప్పారావు, కొతరపు శ్రీనివాసరావు, రంగిశెట్టి పెద్దబ్బాయి, చెన్నారావు, మస్తాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర-పెదనందిపాడు : స్థానిక నంది పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పి.రామాంజనేయులు ఆధ్వర్యంలో అచ్చతెలుగు చిచ్చరపిడుగు గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగుభాష దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు వ్యాప్తికి ఉద్యమించిన చరిత్రకారుల వేషధారణలతో విద్యార్థులు అలరించారు. తెలుగు అక్షరాలను వివిధ ఆకృతులలో సరళంగా విద్యార్థులకు తెలిసేలా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దుర్గా పబ్లిక్ స్కూల్ విద్యార్థికి మెడికల్ సీటు

విశాలాంధ్ర-దాచేపల్లి : నడికూడి దుర్గా పబ్లిక్ స్కూల్ విద్యార్థికి మెడికల్ సీటు వరించింది. గ్రామీణ మండలంలోని శ్రీనగర్‌కు చెందిన కొండసాని కావ్య రెడ్డి పదో తరగతి వరకు దుర్గా పబ్లిక్ స్కూల్లో చదువుకుంది. 2022 బ్యాచ్‌లో భాగంగా పదో తరగతిలో 500 మార్కులకు గాను 473 మార్కులు సాధించింది. అదేవిధంగా తాజాగా నీట్ 2025 పోటీ పరీక్షల్లో 523 మార్కులు తెచ్చుకొని 779 స్టేట్ ర్యాంకు సాధించింది. దాంతో విజ యవాడలోని సిద్ధార్థ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు వచ్చింది. ఈ నేప థ్యంలో ప్రిన్సిపాల్ బాచిమంచి మల్లికార్జున శాస్త్రితో పాటు ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం విద్యార్థి కావ్య రెడ్డిని అభినందించారు.

1న స్త్రీశక్తి విజయోత్సవ సభ

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : సెప్టెంబర్ 1వ తేదీన తలపెట్టిన స్త్రీ శక్తి విజయోత్సవ సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో శుక్రవారం నియోజకవర్గ స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో సంస్థాగత కమిటీలు ఏర్పాటు చేసుకునేందుకు నాయకులు, కార్యకర్తలు సమిష్టి నిర్ణయంతో ఏకాభిప్రాయంగా ఎంపిక జరగాలని యరపతినేని సూచించారు. రాష్ట్రంలో ఉచిత బస్సు పథకం ఎంతో విజయవంతమైందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న స్త్రీశక్తి విజయోత్సవ కార్యక్రమాన్ని సెప్టెంబరు 1వ తేదీ సాయంత్రం 5 గంటలకు నిర్వహిస్తున్నామన్నారు. సభకు హోంమంత్రి వంగలపూడి అనిత, ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తదితరులు హాజరవుతారన్నారు.

130వ రాజ్యాంగ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి : చింతా మోహన్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రతి పక్షాలను దెబ్బకొట్టాలనే ఉద్దేశంతోనే ప్రధాని నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా లు 130వ రాజ్యాంగ సవరణ బిల్లును తీసుకొచ్చారని, ప్రతిపక్షాలను దెబ్బ కొట్టే ఈ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతా మోహన్ డిమాండ్ చేశారు. స్థానిక బ్రాడీపేటలోని ఓ హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కమ్యూనిస్టులు ప్రతిరోజూ ప్రజా సమస్యలపై ధర్నాలు చేస్తుంటారు. 30 రోజులు జైల్లో పెట్టితే, చట్టసభలకు ప్రాతినిత్యం కోల్పోవాలా అని ప్రశ్నించారు. నియంతలు ఆలోచించే ఆలోచనా విధానం కేంద్రం కలిగి ఉందన్నారు. ఒక మహిళా ఐఏఎస్ ఆఫీసర్ పై వైసీపీ వాళ్ళు కించపరుస్తూ, వ్యక్తిగత విమర్శలు చేయడాన్ని ఆయన ఖండించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎక్కడ సంతకాలు పెట్టమంటే అక్కడ శ్రీ లక్ష్మి పెట్టారు. ఇప్పుడు అలాంటి అధికారిపై వైసీపీ విమర్శలు చేయడం కరెక్ట్ కాదన్నారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర రాక, కష్టాలు, నష్టాలు పడుతున్నారన్నారు. సినిమా ప్రొడ్యూసర్లకు ఎంత గిట్టుబాటు ధర ఇచ్చారు.. రైతులు పండించే పంటలకు ఎంత గిట్టుబాటు ధర ఇచ్చారో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పాలన్నారు. రష్యా చమురు దిగుమతుల్లో అవినీతి దాగి ఉందన్నారు. రష్యా చమురు దిగుమతిలో ఏ కంపెనీ లకు కట్టబెడుతున్నారో చెప్పాలన్నారు. దానిలో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని ఆరోపించారు. బ్యాంకులు ఇస్తున్న మొత్తం రుణాల్లో 5శాతం మాత్రమే రైతులకు, నిరుద్యోగులకు, విద్యార్థులకు, మహిళలకు రుణాలు అందుతోందన్నారు. 95శాతం బ్యాంకు రుణాలు కోటీశ్వరులు తీసుకుంటున్నారన్నారు. గత 11 ఏళ్లలో బీజేపీ ప్రభుత్వం 14.50 లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీ చేశారన్నారు. రూ.100 కోట్లు పైబడగిన ఎన్‌పీఏ రుణమాఫీలో లక్ష కోట్లు అవినీతి దాగి ఉందన్నారు. రష్యా చమురు దిగుమతులు, బ్యాంకు రుణాలు మాఫీ పై కేంద్రం ప్రకటన చేయాలని చింతామోహన్ డిమాండ్ చేశారు.

పుష్పలత కుటుంబానికి జీవీ పరామర్శ

విశాలాంధ్ర - వినుకొండ : కళ్యాణపురి కాలనీలో ఈనెల 21వ తేదీన దోపిడి దొంగల చేతిలో దారుణంగా హత్యగావించిన ఆలపాటి పుష్పలత కుటుంబాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు శుక్రవారం పరామర్శించారు. మృతురాలి భర్త ఆలపాటి రవిని పరామర్శించి సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంఘటన అత్యంత దురదృష్టకరమని, రవికి జరిగిన నష్టం బాధాకరమన్నారు. బంగారం కోసం దోపిడీ దొంగలు పుష్పలతను హత్య చేశారని సమాచారం తెలియగానే వెంటనే తాను జిల్లా ఎస్పీతో మాట్లాడడం జరిగిందని, స్వయంగా ఎస్పీ సంఘటన ప్రాంతానికి వచ్చి విచారించడం, వేలిముద్రల సేకరణ, డాగ్ స్క్వాడ్ ను రంగంలోకి దింపి విచారణ చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. రవి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, దోపిడి దొంగలను కఠినంగా శిక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకునే విధంగా పోలీస్ అధికారులను ఆదేశించారన్నారు.

చిన్ననాటి నుంచే భక్తిభావాన్ని అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : యువత అందరూ చిన్ననాటి నుండే భక్తిభావాన్ని అవర్చుకోవాలని పశ్చిమ నియోజకవర్గ 18వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల వెంకటరమణ కోరారు. యువ గణపతి యూత్ వారి 12వ వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని గుంటూరు పట్టణంలోని ఆర్.అగ్రహారం, కోనేరు రోడ్డు నందు వెంకటరమణ గణనాధుని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో వినాయకుని పూజించడం వల్ల అందరికీ ఆనందం, లోకమంతా సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు గండు నాగసుధీర్, చావా అశ్వద్ధామ, గణేష్ నాయక్, అడపా రవి, దొడ్డా మణికంత, మందపాటి శరత్, ఊటుకూరి యశ్వంత్, నాని, యర్రగోపుల జయదీప్ తదితరులు పాల్గొన్నారు.

హోప్‌విన్ హాస్పిటల్ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఇన్ఫెక్షన్ల నుండి రక్షించే టీకా హెచ్‌పివి వ్యాక్సిన్ అని హోప్‌విన్ హాస్పిటల్ ఫౌండర్, ప్రముఖ జనరల్ అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ నజీరుద్దీన్, హాస్పిటల్ చైర్‌పర్సన్, అబ్‌స్ట్రీషియన్, ఇన్‌ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ షమా సుల్తానా అన్నారు. హోప్‌విన్ హాస్పిటల్ 5వ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక గుంటూరువారితోట 7వ లైన్‌లోని హోప్‌విన్ హాస్పిటల్ 5వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్స్ పిల్లలకు ఉచితంగా హెచ్‌పివి టీకా వేశారు. డాక్టర్ నజీరుద్దీన్, డాక్టర్ షమా సుల్తానాల కుమార్తె ఎర్నినా పుట్టినరోజు వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది నడుమ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం తమ కుమార్తె ఎర్నినాకు కూడా హెచ్‌పివి టీకా వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ప్రజల ఆదరాభిమానాలతోనే వైద్య సేవలు చేసినందుకు తాము గర్వపడుతున్నట్లు పేర్కొన్నారు. 5 సంవత్సరాలుగా తమ వెంటే ఉండి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. గర్భాశయ క్యాన్సర్ రాకుండా నిరోధించడానికి హెచ్‌పివి టీకా ఎంతో దోహదపడుతుందన్నారు. హెచ్‌పివి వైరస్ వల్ల వచ్చే కొన్ని రకాల క్యాన్సర్లను నివారిస్తుందని, గర్భాశయ క్యాన్సర్, పురుషాంగం, గొంతు క్యాన్సర్లతో సహ హెచ్‌పివి వల్ల వచ్చే క్యాన్సర్ల నుండి రక్షిస్తుందని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో హోప్‌విన్ హాస్పిటల్ డాక్టర్లు, మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖలో మూలస్తంభాలు 'ఏఎన్ఎం'లు: విజయలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఏఎన్ఎంలు వైద్య ఆరోగ్యశాఖలో మూలస్తంభాల లాంటి వారని, వారి పనితీరు ఫలితంగానే మన జిల్లా ప్రగతిపథంలో ముందుకు సాగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొర్ర విజయలక్ష్మి పేర్కొన్నారు. సచివాలయ ఏఎన్ఎంలు పదోన్నతులు పొందారు. శుక్రవారం స్థానిక ఎన్జీఓ రిక్రియేషన్ హాలు నందు పదోన్నతులు పొందిన సచివాలయ ఏఎన్ఎంలు గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయలక్ష్మికి..ఏపీ ఎన్జీజీఓ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులకు..రాష్ట్ర ఉపాధ్యక్షులకు ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి.. ఏపీ ఎన్జీజీఓ సంఘం జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు నాయకత్వానికి ఏఎన్ఎంలు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎన్ఆర్ఐలో జాతీయ క్రీడా దినోత్సవం

విశాలాంధ్ర-మేడికొండూరు: విసదల సమీపంలోని ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. భారత హాకీ దిగ్గజం ధ్యాన్ చంద్ జన్మదినం పురస్కరించుకొని భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆగస్టు 29వ తారీఖున జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటూ ఉత్తమ క్రీడాకారులకు శిక్షకులకు ఉత్తమ ప్రతిభ కార్డులు ప్రధానం చేసి గౌరవిస్తారని తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.సంజయ్ ఎకడమిక్ డీన్ కోట శ్రీనివాసరావు, కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కరుణ పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా బలంగా ఉండాలి అంటే ఆటలు ఎంతో అవసరమని శారీర దారుఢ్యానికి మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని తెలియజేశారు. కోట శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు అధ్యాపకులు కూడా శారీరకంగా వ్యాయామం చేసి ఆరోగ్యాన్ని పొందుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అందరితో ఫిట్నెస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యువసేన వైస్ ప్రిన్సిపాల్ శ్రీ హరితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానోత్సవం చేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర - ఘంటసాల : ఘంటసాల మండలం శ్రీకాకుళం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఉయ్యూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డి.కృష్ణ నాయక్ శుక్రవారం తెలిపారు. ఘంటసాల మండల విద్యుత్ శాఖ ఏఈ పి.రవి కుమార్ మాట్లాడుతూ శ్రీకాకుళం 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో నెల వారి షెడ్యూల్లో భాగంగా గ్రామాల్లో త్రీ ఫేజ్ (ఆర్డీఎస్ఎస్) అనగా 24 గంటలు విద్యుత్తు సరఫరా నిమిత్తం పనులు చేపడుతున్నట్లు తెలిపారు. శ్రీకాకుళం సబ్ స్టేషన్ పరిధిలోని శ్రీకాకుళం, సూరవనేనిపాలెం, వీరమా చినేనిపాలెం, అచ్చెంపాలెం, తెలుగురావుపాలెం, పాపవినాశనం, గోగినేనిపాలెం, చినకళ్లేపల్లి, వేములపల్లి గ్రామాల్లో వ్యవసాయ మరియు గృహలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలివేయనున్నట్లు చెప్పారు. కావున శ్రీకాకుళం విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్తు వినియోగదారులు సహకరించాలని అధికారులు కోరారు.

వైభవంగా శ్రీ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణం

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్): వినాయక చవితిని పురస్కరించుకుని విజయవాడ రూరల్ మండలం నున్న సెంటర్ లో బొజ్జ గణపయ్య ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న గణపతి వేడుకలలో శుక్రవారం శ్రీ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణం వైభవోపేతంగా జరిగింది. మూన్ లైట్ టెంట్ హౌస్ అధినేత పామర్తి రమేష్ (రాంబాబు) దంపతులు పీటలపై కూర్చున్నారు. శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం ప్రధానార్చకులు రొంపిచర్ల దత్తకుమార్ ఆధ్వర్యంలోని వేద పండితులు శ్రీనివాస కళ్యాణం నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో స్వామి వారికి అలంకరణ చేసి కళ్యాణం నిర్వహించారు. ఇందుకోసం తిరుమల పుష్పాలను తెప్పించారు. కనులపండుగగా జరిగిన శ్రీ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణ మహోత్సవంలో అశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

చల్లపల్లి నారాయణరావు నగర్‌లో చోరీ

విశాలాంధ్ర - చల్లపల్లి: చల్లపల్లి నారాయణరావు నగర్ లో భారీ చోరీ సంఘటనపై చల్లపల్లి పోలీసుస్టేషన్లో కేసునమోదైంది. వివరాల ప్రకారం, నారాయణరావునగర్ కాలనీకి చెందిన కారు డ్రైవర్ నర్రా వెంకటేశ్వరరావు ఇంటిలో ఈనెల 26వ తేదీన చోరీ జరిగింది. కుమారుడు సచివాలయంలో సర్వేయర్ గా పనిచేస్తుండగా, కుమార్తె హైదరాబాద్లో ఉద్యోగం చేస్తోంది. మంగళవారం ఉదయం వెం కటేశ్వరరావు డ్యూటీకి వెళ్లగా, భార్య ప్రభావతిని కుమారుడు మోపిదేవి గుడివద్ద దించి డ్యూటీకి వెళ్లి పోయాడు. గుడికి వెళ్లేప్పుడు ఇంటికి తాళం వేసి బయట గ్రిండర్లో ఉంచి పైన క్లాత్ కప్పివెళ్లింది. బుధవారం పండగరోజు పూజచేసుకునే సమయంలో బంగారు ఆభరణాలు వేసుకోవాలని బీరువా తీసి చూడగా బీరువాలో ఆభరణాలు కనిపించలేదు. ఎంతవెతికినా నగలు కనిపించకపోవటంతో చోరీకి గురైనట్లు నిర్ధారించుకుంది. బీరువాలోని బంగారు గొలుసు, నెక్లెస్, నల్లపూసల గొలుసు, ఉంగరాలు, బ్రాస్లెట్, మ్యాటీలు, చెవిదిద్దులు, కేడీఎం బిస్కట్ ముక్క మొత్తంగా సుమారు 150 గ్రాముల బంగారం పోయినట్లు ప్రభావతి పోలీసులకు ఫిర్యాదుచేసింది. ఇంటిలో నుంచి గుడికి వెళ్లేప్పుడు ఇంటిపక్కన ఉండే మహిళతో మాట్లాడుతూ తాళం గ్రైండర్లో వేశాననీ, ఆభరణాల చోరీపై వారిపైనే అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేయటంతో చల్లపల్లి ఎస్ఐ పిఎస్ వి. సుబ్రహ్మణ్యం కేసు నమోదు చేశారు. దొంగిలిం చబడిన ఆభరణాల విలువ సుమారు పదిలక్షలపైనే ఉండటంతో చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు, ఎస్ఐ సు బ్రహ్మణ్యంలు కేసు దర్యాప్తును వేగవంతం చేశారు. అను మానితులను అదుపులోకి తీసుకుని విచారించి కేసును ఛేదించినట్లు తెలుస్తోంది.

పమిడిముక్కల హైస్కూల్ కి క్రీడా ఎక్సలెన్స్‌అవార్డు

విశాలాంధ్ర -పమిడిముక్కల: పమిడిముక్కల ఉన్నత పాఠశాల విద్యార్థులు హాకీ మరియు ఆర్చరీ క్రీడలలో అత్యధిక పాయింట్లు సాధించి జిల్లా లో ప్రథమ స్థానం పొందినందుకు జాతీయ స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డు దక్కిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలమంచి దుర్గ భవాని తెలిపారు. శుక్రవారం మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డు ప్రదానం చేశారు. ఈ అవార్డు రావడానికి వ్యాయామ ఉపాధ్యాయులు ఈవీ నారాయణ నిరంతర కృషి క్రీడాకారుల పట్టుదల తో సాధ్యమైందని తెలిపారు.

వైభవంగా జైనుల శోభయాత్ర

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పర్యూషన్ పర్వదినా లను పురస్కరించుకొని శుక్రవారం నగరంలోని జైనులు నిర్వహించిన శోభయాత్ర వైభవంగా జరిగింది. మహావీర్ భగవానుని స్మరించుకుంటూ జైనులు శోభయాత్రలో పాల్గొన్నారు. శ్రీ సంభవనాథ్ జైన్ శ్వేతాంబర్ మూర్తి పూజక్ సంఘ్ ఆధ్వర్యంలో ఈ శోభయాత్రను నిర్వహించారు. పర్యూషన్ ముగింపుతో పాటుగా అష్టసిద్ధిదాయక్ సిద్ధితప్ (36 రోజుల ఉపవాసదీక్షలు) ముగింపును పురస్కరించుకొని పలు కార్యక్రమాలను నిర్వ హించారు. అందులో భాగంగా నిర్వహించిన శోభ యాత్రలో గుర్రపు బగ్గీని పూలతో అలంకరించి అందు లో మహావీరుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఊరేగించారు. అంతేకాకుండా పర్యూషన్ పర్వదినాన్ని పురస్కరించుకొని అధిక రోజులు ఉపవాసదీక్షలు పాటించిన కుటుంబాలను గుర్రపుబగ్గీలలో ఊరేగించారు. జైనులు సంకీర్తనలతో నత్యాలు చేస్తూ సందడి చేశారు. వన్‌టౌన్‌లోని జైనులు తమ ఇళ్ల ఎదుటకు వచ్చిన మహావీరునికి వారివారి సంప్రదాయ పద్ధతిలో నేలపై పీఠను ఉంచి బియ్యంతో మహావీరుని మంత్రాన్ని రాస్తూ ఎదురు చల్లుతూ స్వాగతం పలికారు. అలాగే శోభయాత్ర ముందుకు సాగుతుండగా ఆయా ప్రాంతాల్లోని జైనులు తమ ఇళ్ల ముందుకు వచ్చిన వారికి మంచినీటిని,

శీతలపానీయాలను అందజేసి దాహార్తిని తీర్చారు.

ఉపవాసదీక్షలు సన్మార్గాన్ని బోధిస్తాయి

ఉపవాస దీక్షలు మానవులను సన్మార్గంలో పయనింపజేసేందుకు దోహదపడతాయని ప్రముఖ జైనగురువులు పన్యాస్ ప్రవర్ సమర్పణప్రభ్ విజయాజి, సాధ్వి రాజనమ్రతా శ్రీజీ అన్నారు. ఉపవాసదీక్షల ముగింపును పురస్కరించుకొని నిర్వహించిన శోభయాత్రలో పాల్గొన్న వారు మా ట్లాడారు. ఆకలిదప్పికల విలువ తెలియటంతో పాటుగా మనస్సును భగవంతునిపై లగ్నం చేయటానికి ఉపవాసదీక్షలను జైనులు చేపడతారన్నారు. శాంతిని సమాజంలో స్థాపించటానికి జైనం అండగా ఉంటుందన్నారు. శోభయాత్ర మార్వాడీ గుడి వీధిలోని జైన ఆలయం నుంచి బయలుదేరి శివాలయంవీధి, మెయిన్‌బజార్, హిందూహైస్కూల్, సుబ్బరామయ్య వీధి, వట్టూరి వారి వీధి తదితర ప్రాంతాల మీదుగా పల్లెవీధిలోని అజీత్‌నాథ్ ప్రవచన్ వాటికా ప్రాంగ ణానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో పలువురు జైనగురువులు పాల్గొన్నారు. ట్రస్ట్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ బోథోతరియా, ఉపాధ్యక్షులు అశోక్ జైన్, జయంతిలాల్ జైన్, కార్యదర్శి పన్నాలాల్ జైన్, సహాయ కార్యదర్శి భోగిలాల్ జైన్, కోశాధికారి దుంగరమల్ జైన్, సహకోశాధికారి రాహుల్ జైన్, అధికార ప్రతినిధి ప్రవీణ్ రాంకా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

ఘనంగా వినాయక చవితి మహోత్సవం

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం నున్నలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి టెంపుల్, ది మున్సిపల్ టీచర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, గణేష్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో వినాయక చవితి మహోత్సవము లలో భాగముగా విజయవాడకు చెందిన ప్రఖ్యాత నాట్యాచార్యులు, శ్రీ లాస్య కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకుడు, కళా భూషణ్ డాక్టర్ దేవరకొండ చంద్రశేఖర్ శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో తొలుత అంబా ప్రార్ధన, మూషిక వాహన, కొండలలో నెలకొన్న, అదిగో అల్లదిగో, గరుడ గమన, పలుకే బంగారమాయేనా,ఇదిగో భద్రాద్రి, శ్రీమన్నారా యణ నృత్యాంశాలు నేత్రపర్వంగా సాగాయి. ఆటగదా చంద్ర తేజస్విని, వైకుంఠం మోనిషా, మందడపు నాగ మనోజ్ఞ, యార్లగడ్డ భాను శ్రీ శరణి, కొట్టె సాధిక శ్రీ ప్రదర్శించిన కొలువై ఉన్నాడే, శ్రీ రాజగోపాల,రామాయణ శబ్దం, శివ పాద మంజీర నాదం, భో శంభో అంశాలు చక్కటి ఆంగికాభినయాలతో వీక్షకులను కను విందు చేశారు. చిన్నారులు అనిష్క, మేఘాలిక, దీక్షిత,సాయి ఆశిత, శాన్విక, మనస్వి, దిలీషా,

శ్రీనిధి, వర్షిత, గ్రీష్మ, కుసుమాంజలి, సాయి నిత్యశ్రీ, శ్రావ్య, జాహ్నవి, అక్షర, జస్మిత, పునర్విక, జస్విత, భవ్య శ్రీ, ఉజ్వల నాగేశ్వరి, తన్విత, శిశిర, రుద్రప్రియ, శ్రావణ సంధ్య, తమ నృత్యాభినయంతో మైమ రిపించారు. కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్ సొసైటి వ్యవస్థాపకులు,కార్యదర్శి డాక్టర్ వేదాంతం వెంకట నాగ చలపతి (కెనడా), వారి సతీమణి డాక్టర్ వేదాంతం కిరణ్ (అధ్యక్షులు, కూచిపూడి హెరిటేజ్) పేరుమీద మరియు పరిమి విశ్వనాథ్ కుమార్ (సింగపూర్), వారి సతీమణి పరిమి శ్రీదేవి పేరు మీద కళాకారులకు మొమెంటోలు మరియు సర్టిఫికెట్లు స్పాన్సర్ చేశారు.ఎందరినో నృత్య కళాకారులుగా తీర్చిదిద్ది, నృత్యం పట్ల ఎందరినో ఆకర్షితులు గావించి, నాట్యానికి వన్నెతెచ్చిన నాట్య గురువు డాక్టర్ దేవరకొండ చంద్రశేఖర్ ను శ్రీ వరసిద్ధి వినాయక స్వామి టెంపుల్ అసోసియేషన్ వారు దుశ్శాలువతో సత్కరించి, శిష్య బృందానికి సర్టిఫికెట్లు, మొమెంటోలు అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

విశాలాంధ్ర-విజయవాడ: నగరంలోని పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ వద్ద గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో చలసాని నగర్ 18వ డివిజన్‌కు చెందిన జల్లి వెంకటేశ్వరరావు (36)దుర్మరణం చెందాడు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వివరాల్లోకి వెళితే కుటుంబ పోషణ నిమిత్తం పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ వద్ద కార్ల పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇందులో భాగంగా నైట్ డ్యూటీ నుండి ఇంటికి తిరిగి వచ్చే క్రమంలో రోడ్డు ప్రక్కన నిలబడి ఉన్న వెంకటేశ్వరరావును వేగంగా వస్తున్న 108 అంబులెన్స్ వాహనం ఢీ కొట్టింది. దీంతో ఆ యువకుడు అక్కడిక్కడే మృతి చెందాడు. అంబులెన్స్ డ్రైవర్ నిర్లక్ష్యంతో ఉండటం వలన ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా సమాచారం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే గద్దె రామమోహన్, సీపీఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ఆసుపత్రికి చేరుకుని నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతిని తెలియజేశారు. మృతదేహాన్ని నివాసానికి తరలించగా సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు సంగుల పేరయ్య మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియ జేశారు. వీరితో పాటు పార్టీ 17,18 డివిజన్ కార్యదర్శులు అంబడిపూడి మోహన్‌కుమార్, సయ్యద్ సుభానీ, స్థానిక నాయకులు , సందర్శించి నివాళులర్పించారు.

అఖండ మెహెర్ నామ సంకీర్తన ప్రారంభం

విశాలాంధ్ర - చల్లపల్లి: అవతార్ మెహెర్ బాబా చల్లపల్లి కేంద్రం స్థాపించి 60 సంవత్సరాలైన సందర్భంగా 60వ వార్షికోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరిగే వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా అఖండ మెహెర్ నామ సంకీర్తన ప్రారంభమైంది. 60 గంటలపాటు నిర్విఘ్నంగా హరే మెహెర్ హరే మెహెర్ మెహెర్ మెహెర్ హరే హరే, హరే బాబా హరే బాబా మెహెర్ బాబా హరే హరే అంటూ బాబా నామ సంకీర్తన జరుగుతోంది. ఉదయం సంకీర్తన, మెహెర్ బాబా చిత్రపటానికి పుష్పమాలాలంకరణ, బాబా మందిరంలో బాబా చిత్రపటం ఆవిష్కరణ, పతాకావిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. అనంతరం ప్రార్ధ నలు, హారతి, అనంతరం అఖండ ఏకనామ ప్రారంభమైంది.

మెహెరా బాబా సందేశాల సంకలనం, అవతార్ మెహెర్బాబా చల్లపల్లి కేంద్రం 60 వసంతాల పుస్తకాన్ని కోసూరి మురళీకృష్ణారావు ఆవిష్కరిం చారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 38 నగరాల్లోని మెహెర్బాబా కేంద్రాల నుండి బాబా ప్రేమికులు కార్యక్రమంలో పాల్గొని అఖండ నామ సంకీర్తనలో పాల్గొనను న్నారు. తొలిరోజు పలువురు బాబా ప్రేమికులు పాల్గొనగా పలువురు నామసంకీర్తన చేస్తున్నారు. ఆయా కార్యక్రమాల్లో అవతార్ మెహెర్ బాబా ఆంధ్రా సెంటరు కార్యదర్శి తాడేపల్లి మెహెర్ బాబా, చం దూరు మెహెర్ ప్రసాద్, పత్రి వెంకట రమణారావు, కాకరపర్తి సురేష్, మద్దాలి దుర్గాప్రసాద్, వుదత్తు విజయకుమార్, కాలారి చిరంజీవులు, పురిమి రమేష్, నంబూరి వెంకట చలపతి, కె.సులోచన, చుండూరి మెహెర్నాథ్, మెహెర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.